
సోమవారం 8, డిసెంబర్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



క్రీడాంధ్రప్రదేశ్..
చంద్రబాబు లక్ష్యం

5





## ఉక్కు నగరికి.. ప్రకృతి శోభ

### ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): విశాఖ నగరాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. "బెంగళూరు ఫుట్‌పాత్‌ల మాదిరికాకుండా.. పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ విశాఖ ఫుట్‌పాత్‌లను ప్రకృతి శోభాయమానంగా తీర్చిదిద్దడం ఆనందం కలుగుతోంది. ఇది భారతదేశానికి తదుపరి తరం ఐటీ ప్రోత్సాహాన్ని ఇవ్వగలదు" అంటూ ఔత్సాహిక ప్రజలు చేస్తోన్న ట్వీట్లకు సీఎం చంద్రబాబు పైవిధంగా సమాధానమిచ్చారు. ఈమేరకు రీ ట్వీట్ చేస్తూ.. "విశాఖలో పచ్చదనంతో నిండిన ఫుట్‌పాత్‌లు సందర్శకులకు గొప్ప అనుభూతినిస్తున్నాయన్న సమాచారం అందినపుడు ఆనందం కలిగింది. నగర సౌందర్యాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దడానికి.. సరికొత్త జీవనానుభూతి ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నా. త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను అందుబాటులోకి తేనున్నాం. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం ప్రభుత్వ లక్ష్యాలలో ఒకటి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటా

2

- మా కుటుంబానికి మీరే కొండంత అండ
- ప్రతిపక్షంలోనూ కనిపెట్టుకునే ఉన్నారు...
- డలాస్ తెలుగు డయాస్పోరాలో మంత్రి లోకేష్ భావోద్వేగం
- స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వైసీపీ వై నాట్ 175 అంటే.. ప్రజలు వై నాట్ 11 అన్నారు
- ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్
- తెలుగువారికి కష్టమొస్తే.. ఏపీ ఎన్నార్టీ ఉందని హామీ

ప్రతిపక్షంలో ఉన్నపుడూ అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మా కుటుంబానికి మీరు కొండంత అండ. డలాస్‌లో అడుగుపెట్టినపుడు.. అమెరికాలో ఉన్నానా? ఆంధ్రలో ఉన్నానా? అనే అనుమానమొచ్చింది. మీ ఉత్సావం, జోష్ చూస్తుంటే యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకొస్తున్నాయి. ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. అందరూ మిమ్మల్ని ఎన్‌ఆర్‌ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్‌ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా.. మీ మనసెప్పుడూ రాష్ట్రంవైపు, కన్న ఊరివైపే ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచించే మీ మంచి మనసే.. తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష!



డలాస్‌లో మంత్రి లోకేష్‌ను చుట్టుముట్టి ఉత్సాహంగా కరచాలనాలు ఇస్తున్న ప్రవాసాంధ్రులు

## సాంస్కృతిక పర్యాటకంతో సంబంధాలు మెరుగు

- కృష్ణవేణి సంగీత నీరాజనం అభినందనీయం
- కేంద్ర పర్యాటక శాఖ ఏడీజీ వెంకటరామన్ హెగ్డే



3

## ఆలయ ఈవోపై సీఎం సీరియస్

- ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయంలో చోరీ ఘటన
- సీఎం ఆదేశాలతో ఈవో మురళీకృష్ణ సస్పెన్షన్
- తప్పుడు విధానాలను సహించనన్న చంద్రబాబు

4

## మన ధర్మాన్ని.. మనమే కాపాడుకోవాలి

ఉడుపి క్షేత్ర 'బృహత్ గీతోత్స'వంలో పవన్ పిలుపు



4

ఉడిపిలోని శ్రీకృష్ణ మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ స్వామీజీ నుంచి 'అభినవ శ్రీకృష్ణదేవరాయ' బిరుదు స్వీకరిస్తున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్




5

## డ్రగ్స్ రహిత సమాజమే సంకల్పం

- మత్తు.. జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది
- అవగాహన ర్యాలీలో ఈగల్ ఐజీ రవికృష్ణ
- ఉత్సాహంగా డ్రగ్స్ వద్దు ..సైకిల్ తొక్కు బ్రో కార్యక్రమం

## ఆర్థిక అసమానతల నిర్మూలనే లక్ష్యం

4

తణుకులో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటా

- మా కుటుంబానికి మీరే కొండంత అండ
- ప్రతిపక్షంలోనూ కనిపెట్టుకునే ఉన్నారు...
- స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వైసీపీ వై నాట్ 175 అంటే.. ప్రజలు వై నాట్ 11 అన్నారు
- ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్
- తెలుగువారికి ఏ కష్టమొచ్చినా.. ఏపీ ఎన్నార్టీ ముందుంటుంది
- డలాస్ తెలుగు డయాస్పోరాలో మంత్రి లోకేష్ భావోద్వేగం



డలాస్ (చైతన్య రథం): ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలమిచ్చారని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అమెరికా డలాస్‌లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేష్‌కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... "సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు హృదయపూర్వక నమస్కారాలు.

నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్‌లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లున్నాను. కానీ ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్‌నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అన్నారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డలాస్‌లో అడుగుపెట్టిన దగ్గరనుంచి ఈరోజు కార్యక్రమం వరకు నాకు భారీ ఘనస్వాగతం పలికిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం

"అమెరికాలో ఉన్నానా? ఆంధ్రలో ఉన్నానా? అనే అనుమానం వచ్చింది, మీ ఉత్సావం, జోష్ చూస్తుంటే. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు. మైక్ లాక్కున్నారు. స్టూల్ లాక్కున్నారు. అయినా మనవాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో.. అదేవిధంగా ఈరోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజులనుంచీ పరిచయం ఉన్నవారున్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత లోకేష్ తీసుకుంటాడు. చంద్రబాబుని 53 రోజులుపాటు అక్రమంగా నిర్బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్‌లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలమిచ్చారు. ఈ రాజకీయాలు మనకు అవసరమా? అని ఆనాడు బ్రాహ్మణి అడిగారు. అమెరికాలో, హైదరాబాద్‌లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేలమంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యమిచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే" అని లోకేష్ ఉద్ఘాటించారు.

## ఈ మీటింగ్ చూశాక.. టీమ్ 11కి నిద్ర పట్టదు

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా? అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా? అని. హైదరాబాద్‌కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. ఇప్పుడు మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి" అని లోకేష్ వివరించారు.

## చంద్రబాబు దార్శనిక నాయకుడు

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈరోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు.ఆయన స్పీడ్‌ను ఇంకా అందుకోలేక పోతున్నా. ఏదోకరోజు ఆయన స్పీడ్‌కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా.గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపున్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు నాయుడు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగ కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్" అని భావోద్వేగంగా ప్రకటించారు.

## వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అన్నారు

"కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో అండగా నిలబడిన మంజులరెడ్డికే మీ లోకేష్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటినుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని సమాధానమిచ్చారు. చంద్రబాబు, పవనన్న ఫోటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. అందుకు ప్రజలే వారితో ఫుట్‌బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం సిద్ధం అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు" అంటూ లోకేష్ వైసీపీ వైఖరిని ఎండగట్టారు.

## ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్

"అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రంవైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి అండగా నిలిచారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకుగాను 164 సీట్లు గెలిచి రికార్డులు బద్దలు కొట్టాం. రాబోయే రోజుల్లో రికార్డులు తిరగరాస్తాం. 8 ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఎవరూ ఊహించని విధంగా మీరు మమ్మల్ని గెలిపించారు. అందుకే కూటమి సూపర్ హిట్. వైసీపీ 11 ఫర్ ఆలౌట్".

## స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్

"దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లున్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వం, ఏపీలో చంద్రబాబు నాయకత్వం, మరోవైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చామని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈరోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్‌గా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్‌గా చేశాం. కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్‌గా తయారు చేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితోపాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం.

- (మిగతా వివరాలు 3లో)





చైతన్యరథం

# సాంస్కృతిక పర్యాటకంతో సంబంధాల మెరుగు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం
- యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
- కృష్ణవేణి సంగీత నీరాజనం అభినందనీయం
- కేంద్ర పర్యాటక శాఖ ఏడీజీ వెంకటరామన్ హెగ్డే




విజయవాడ(చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగం పురోభివృద్ధికి ఊతమివ్వడం యువతకు ప్రత్యక్షంగా, పరో క్షంగా ఉద్యోగావకాశాలు పొందే వీలు ఏర్పడుతుందని కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే తెలిపారు. స్థానికి తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆదివారం రెండో రోజు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రామన్ హెగ్డే మాట్లాడుతూ రెండురోజుల పాటు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖ కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఇప్పటివరకు ఐదు ఈవెంట్‌లను నిర్వహించగా మైసూర్‌లో రెండు, విజయవాడలో జరుగుతున్న ఈ కార్యక్రమం మూడవది అన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వశాఖ, ఏపీ ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ, స్థానిక సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా మెడికల్ టూరి జం, బిజినెస్ టూరిజం, ఇటీవల హెరిటేజ్ అండ్ కల్చర్‌తో పాటు రిలీజియస్ టూరిజం వంటి వివిధ రంగాలలో పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజల మధ్య సంబంధాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సంగీత కళాకారులు విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి నప్పుడు అది గురు-శిష్య సంబంధాలను పెంచటంతో పాటు, విదేశీయులు భారతదేశానికి వచ్చి ఇక్కడ బస చేసి నగదు ఖర్చు చేయడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం వస్తుందన్నారు. గత సంవత్సరంలో సుమారు కోటి మంది విదేశీయులు భారతదేశాన్ని సందర్శించటం వల్ల 2.93 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. కృష్ణవేణి సంగీత నిరంజనం కార్యక్రమానికి కేరళ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చినట్లు వివరించారు.

### సంగీత నీరాజనం గుండెచప్పుడు

కేంద్ర పర్యాటక శాఖ సంచాలకులు (సౌత్) ఆర్.వెంకటేశన్ మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నిరాజనం యొక్క మూడవ ఎడిషన్ ముగింపు కార్యక్రమానికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ సాంస్కృతిక మైలురాయిగా దీని గుర్తింపును బలోపేతం చేసింది. పవిత్రమైన కృష్ణానది, కనకదుర్గాదేవి దివ్య ఉనికితో ఆశీర్వదించబడిన విజయవాడ నగరం కేవలం ఈ ఉత్సవానికి ఆతిథ్యం ఇవ్వడమే కాదు.. ఇది ఈ నగరానికి గుండె చప్పుడు అని పేర్కొన్నారు. ఈ నగర చరిత్ర, ఆధ్యాత్మికత, శక్తి, కళాత్మక వారసత్వం ఇలాంటి ఉత్సవాల వేడుకకు పరిపూర్ణ కేంద్రంగా మార్చాయన్నారు.

సంగీతం, నృత్యం, కథాకథనం, హస్తకళలు ఇవన్నీ సంస్కృతి యొక్క జీవన స్వరాలు..ఈ ఉత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక వార్షిక ఉత్సవాల క్యాలెండర్‌లో అధికారి కంగా చేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ రావడం దీనికి మరింత గుర్తింపును ఇస్తుందన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు కర్ణాటక సంగీతంపై చిత్రించిన పెయింటింగ్స్‌ను గవర్నర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టార్ హెూటల్స్ అసోసియేషన్(ఆశా) అధ్యక్షుడు రామిశెట్టి వీరాస్వామి, సాంస్కృతికశాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, ప్రముఖ సంగీత విద్వాంసులు మల్లాది రవికు మార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటా





(2వ పేజీ తరువాయి)

రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం.ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ,ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్‌తోపాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది.

### 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి లక్ష్యం

20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగా ధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లల కు ఉద్యోగాలు కల్పిస్తేచాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు.గత 17నెలల్లో రూ.20లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది" అని లోకేష్ వివరించారు.

### విడాకులు.. మిస్ ఫైర్‌లు.. క్రాస్ ఫైర్‌లుండవు

"ప్రభుత్వ కొనసాగింపు చాలాఅవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం సుదీర్ఘంగా ఉండటంవల్ల అభివృద్ధి సాధ్యమైంది. రాష్ట్రంలో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం. కలిసికట్టుగా పనిచేస్తామని పవ నన్న పదేపదే చెబుతున్నారు. ఆంధ్రులందరూ గర్వపడే విధంగా ముందుకు వెళ్తాం. విడాకులు ఉండవు.మిస్ ఫైర్‌లు ఉండవు. క్రాస్‌ఫైర్‌లు ఉండవు. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్లు రాష్ట్రాన్ని ముందు కు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఏపీ ఎన్‌ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్‌ఆర్టీ అండగా ఉంటుంది" అని లోకేష్ హామీ ఇచ్చారు.

### జాబ్ క్రియేటర్స్‌గా తయారు కావాలి

ఇక్కడున్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చాం.ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం, ఆత్మ హత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించి ఆలో చించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్‌గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా మనం తయారుకావాల్సి న అవసరముంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడుతుంది. అమెరికాలో మనకు ఇంత గౌరవం దక్కు తుందంటే.. దానికి కారణం మనకంటే ముందు వచ్చినవారు. 1960నుంచి పెద్దఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆబాధ్యత మన భుజ స్కంధాలపై ఉంది. ఆ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం" అని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

### చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు

"రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్‌లో కానీ ఏనాడూ ఇన్‌వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించ కూడదు. స్త్రీలను గౌరవించడం మన పార్టీ మనకు నేర్పిన ధర్మం" అని మంత్రి నారా లోకేష్ అన్నారు.

కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహా రాల సలహాదారు, ఏపీ ఎన్నార్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్‌ఆర్‌ఐ టీడీపీ యూఎస్‌ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్,డల్లాస్ టీడీపీ నాయకు లతోపాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.





# చోరీకి పాల్పడిన ఈవోపై సీఎం సీరియస్

- ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం ఘటన
- సీఎం ఆదేశాలతో ఈవో మురళీకృష్ణ సస్పెన్షన్
- చౌర్యం కేసు నమోదు... అరెస్ట్
- తప్పుడు విధానాలకు పాల్పడితే కఠిన చర్యలే
- స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): సత్యసాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలో గంగమ్మ గుడిలో ఆలయ ఈవోనే చోరీ చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈవో మురళీకృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదేశాలిచ్చింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఈవో మురళీ కృష్ణ చోరీచేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. ఆలయ ఈవోనే చోరీకి పాల్పడిన ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనకు పాల్పడిన ఈవో మురళీ కృష్ణను సస్పెండ్ చేయాల్సిందిగా దేవదాయ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఈవో మురళికృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికార్లు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే చోరీకి ప్రయత్నించిన ఈవో మురళీకృష్ణపై కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఆ విషాద ఘటన కలచివేసింది

**అర్పోరా అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు**

అమరావతి(చైతన్య రథం): గోవాలోని ఓ నైట్ క్లబ్‌లో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఉత్తర గోవాలోని అర్పోరాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ విషాద సంఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# మన ధర్మాన్ని.. మనమే కాపాడుకోవాలి

- సనాతన ధర్మం మూఢనమ్మకం కాదు -ఆధ్యాత్మిక శాస్త్రం
- భగవద్గీత ప్రాంతాలకో, మతాలకో ఉద్దేశించినది కాదు
- అది మనో ధైర్యమిచ్చే గురువు, నిర్దేశించే దిక్సూచి
- విపులీకరించిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉడుపి క్షేత్రంలో 'బృహత్ గీతోత్స'వానికి హాజరు
- పవన్‌కు 'అభినవ కృష్ణదేవరాయ' బిరుదు ప్రదానం



ఉడిపి (చైతన్య రథం): సనాతన ధర్మం మూఢనమ్మకానికి ప్రతీక కాదు, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని శాస్త్రీయ రూపంలో మానవజాతికి అందించిన మార్గదర్శి అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇతరులు మన ధర్మంమీద దాడులు చేస్తు న్నారని అనడంకంటే.. ముందు మన ధర్మాన్ని మనం పరిరక్షించు కోవాలని, ఇత రులు మనపై దాడి చేయకుండా గళమెత్తాలని పిలుపు నిచ్చారు. తమిళనాడులో మన ధర్మాన్ని మనం అనుసరించడం కోసం న్యాయ పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నా రు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రతీ హిందువులో చైతన్యం రావాలన్నారు. ఆదివారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం లోని ఉడుపి శ్రీకృష్ణ క్షేత్రాన్ని పవన్ కళ్యాణ్ దర్శించారు. కనక కిండి ద్వారా శ్రీ కృష్ణ భగవానుడిని దర్శించుకున్నారు. పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం మఠాధి పతి పరమ పూజ్య శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆశీర్వ చనం అందుకు న్నారు. 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పరమ పూజ్య శ్రీ సుగుణేంద్ర తీర్థస్వామీజీ పవన్‌కళ్యాణ్‌కు 'అభినవ శ్రీకృష్ణదేవరాయ'బిరుదు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యులు బి ఆనంద్‌సాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంలో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ.. "భారత రాజ్యాంగ లిఖిత ప్రతిలో ఆదేశిక సూత్రాలున్న పేజీపై శ్రీకృష్ణుడు అర్జునునికి గీతను ఉపదేశిస్తున్న దృశ్యాన్ని చిత్రించారు. ఇది చిత్రం అలంకరణ కోసమో, యాదృచ్ఛికం గానో వేయలేదు. సామాజిక న్యాయం, బాధ్యత, సమానత్వం, సంక్షేమం, ధర్మ పాలన – ఇవన్నీ రాజ్యాంగం తెలిపే విలువలని బోధించేందుకే గీతాసారం ఉపదేశించే చిత్రాన్ని అక్కడ ఉంచారు. ధర్మం – నైతిక దిక్సూచి, రాజ్యాంగం –న్యాయ దిక్సూచి. రెండింటి లక్ష్యం ఒకటే – న్యాయం, శాంతి, కరుణతో కూడిన సమాజమే"నని పవన్ ఉద్ఘాటించారు.

"కొన్నిసార్లు సనాతన ధర్మాన్ని తప్పుగా చూపుతారు, అవమానిస్తారు. ఇలాంటి సమయంలో మౌనం సరైనమార్గం కాదు. ఈ ధర్మ వాతావరణంలో ఎన్నో దేశాల నుంచి వచ్చిన ఆలోచనపరులు, భక్తులు కలిసినప్పుడు–అది "వసుధైక కుటుంబం" అనే భారత ఆత్మను ప్రతిబింబిస్తుంది. ఇక్కడ పుట్టిగె మఠం చేస్తోంది అనేది కేవ లం ఆధ్యాత్మిక ప్రక్రియ కాదు –సాంస్కృ తిక, నాగరికత బాధ్యత. 'ధర్మో రక్షతి రక్షితః'. మనం ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. కోటిమంది కలిసి భగవద్గీతను స్వహస్తాలతో రాయడం అనే చారిత్రాత్మక కార్యాన్ని సాధించడం పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం మఠాధి పతి పరమ పూజ్య శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దూరదృష్టి, తపస్సు, ధర్మభక్తికి నిదర్శనం. లక్షకంఠ గీతా పారాయణం –లక్షమంది ఏకస్వరంగా గానం చేసిన ఈ శక్తి భారతదేశ రక్షణ కవచంగా నిలుస్తుంది" అని పవన్ పేర్కొన్నారు.

## అందరం ప్రతి రోజూ చిన్న కురక్షేత్రమే చేస్తాం

భగవద్గీత ప్రాంతాలకో, మతాలకో ఉద్దేశించిన గ్రంథం కాదు. భగవద్గీత –మనో ధైర్యమిచ్చే గురువు, నిర్దేశించే దిక్సూచి. యువతకు, ముఖ్యంగా జెన్ జి.,మిలియనీయర్స్‌కు చెప్పే ఒక మాట.. భగవద్గీతను పెద్దవాళ్లు చదివాక ఎర్రబట్ట లో కట్టి, పూజగదిలో ఉంచే గ్రంథంగా చూడకండి. మీరూ దాన్ని చదవండి. మనసు కుంగితే – అది మీకు చక్కటి సలహా ఇచ్చే కౌన్సిలర్. ఆలోచనలు, మనసు అయోమయంలోకి నెత్తివేయబడితే –అది మీ మెంటర్. మీకు నిర్దేశనం చేసే ఒక దిక్సూచి.

ప్రతి రోజూ మనందరం విధి నిర్వహణలోనో, నిత్య జీవనంలోనో చిన్న కురుక్షేత్రాలను ఎదుర్కొంటున్నాము. నైతిక నిర్ణయాలు, ధైర్యపరీక్షలు, సత్యం – అసత్యం మధ్య ఎంపికలు... ఇవన్నీ మనల్ని పరిపరివిధాల ఆలోచనల్లోకి, గందరగోళంలోకి నెట్టేస్తాయి. అలాంటప్పు డు భగవద్గీత ఒక నిర్దేశనం చేస్తుంది" అని పవన్ కళ్యాణ్ విపులీకరించారు.

## ఉడుపికి వస్తే అధ్యాత్మిక అనుభూతి

"ఉడుపి క్షేత్రంలోనికి అడుగుపెట్టగానే అనిర్వచనీయమైన అధ్యాత్మిక అనుభూతి కలిగింది. శ్రీకృష్ణ పరమాత్ముడి పాదాలకు నా సాష్టాంగ ప్రణామాలు అర్పిస్తున్నాను. ఇది ఆలయ పట్టణం మాత్రమే కాదు –ఇది భారతదేశానికి ఆధ్యాత్మిక శక్తి కేంద్రం. పుట్టిగె మఠాధిపతి, ఇతర మఠాధిపతులు ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి 'భారత భాగ్య విధాత' బిరుదు ప్రదానం చేశారు. ఇది భారత సంస్కృతిని బలోపేతం చేయడంలో మోదీ చేస్తున్న దీర్ఘకాల సేవకు ఇచ్చిన గౌరవం" అని పవన్ వ్యాఖ్యానించారు.

# ఆర్థిక అసమానతల నిర్మూలనే లక్ష్యం

- పీ-4ను అమల్లోకి తెచ్చిందే అందుకు..
- ప్రతి కుటుంబానికీ అందుబాటులోకి సోలార్
- రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి
- 20మంది పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు లబ్ధి అందజేత



తణుకు (చైతన్య రథం): సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీ4 విధానాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్రమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం తణుకు కూటమి కార్యాలయంలో పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన 20 కుటుంబాలకు తోపుడుబండ్లు, తినుబండారాలు తయారు చేసే బడ్డీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం తో సోలార్ వ్యవస్థను ప్రతి కుటుంబానికీ అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా తణుకు నియోజకవర్గంలో పదివేల మందికి సోలార్ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మన కుటుంబానికి సరిపడా విద్యుత్తును మనమే తయారు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరిలో అవగాహన రావాలని కోరారు. పెరుగుతున్న విద్యుత్ అవసరా లను దృష్టిలో ఉంచుకొని రెండు సబ్ స్టేషన్ల మంజూరుకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో పేద, దిగువ మధ్యతరగతి వర్గాల కు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో పి4 విధానంలో భాగంగా తోపుడు బళ్లు, ఎగ్ కార్ట్స్ అందజేసినట్టు తెలిపారు. 20మంది లబ్ధిదారులకు 15 తోపుడు బండ్లు, ఐదు కార్ట్స్ అందజేశారు. స్థానికంగా ఉన్న నెక్ అసోసియేషన్ సహకారంతో ఐదుగురికి రూ.50 వేలు విలువైన ఎగ్ కార్ట్స్‌తో పాటు 15 మందికి ఉపాధి కల్పించే విధంగా ఎన్ కే మెరైన్ సహకారంతో రూ.2.50 లక్షలు విలువైన తోపుడు బళ్లు అందజేశా మన్నారు. కోడిగుడ్డును నిత్యజీవితంలో అలవాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు ప్రతిరోజు గుడ్డు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటా రనే సందేశం ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పీ–4 విధానంలో సంస్థలు, దాతలను ప్రోత్సహించే వారి ద్వారా సహాయ కార్యక్రమాలు అందించే కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఆరోగ్యాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఉత్సాహంగా సాగిన 'తణుకు రోడ్ రన్'
- పాల్గొన్న ఎమ్మెల్యే ఆరిమిల్లి, కలెక్టర్, ఎస్పీలు




తణుకు(చైతన్యరథం): ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధనకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. తణుకు రోడ్డు రన్నర్స్ సొసైటీ, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు రోడ్ రన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ శారీరక దృఢత్వం, మంచి ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా ఇదేరోజున స్ఫూర్తిగా తీసుకుని ప్రతిరోజు ఆరోగ్యంపై దృష్టి సారిం చాలని కోరారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్ సొసైటీ భాగస్వామ్యంతో తణుకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలోని దేశంలో ఎక్కడా జరగని విధంగా ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించిన ఆరోగ్యాంధ్ర లక్ష్యసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరా రు. ప్రతి ఇల్లు గ్రామం పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని చెప్పారు. ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలని సూచించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కే, 5కే, 10కే విభాగాల్లో రోడ్డు రన్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మూడు విభాగాల్లో రోడ్ రవ్ కార్యక్రమాలను ప్రారంభించి వారితో పాటు రోడ్ రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, రోడ్డు రన్ నిర్వాహ కులు విశ్వతేజ, సాయి దీప్తి, కృష్ణకిరణ్, వినయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం నలుమూలలా జాతీయస్థాయి పోటీలు



- క్రీడాంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు లక్ష్యం
- ఏసీఏ తరపున స్టేడియాలు అభివృద్ధికి ప్రణాళిక
- 22 నుంచి సీనియం బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్
- లోగో, పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్
- పాల్గొన్న శాప్ చైర్మన్ అనిమిని, కిదాంబి శ్రీకాంత్

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు లక్ష్యమని.. అందుకోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషిచేస్తుం దని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్య క్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ తరపున తమకు ఖాళీగా ఉన్న స్టేడియాల్లో ఇతర క్రీడలకు సంబంధిం చి ఇన్‌డోర్, అవట్ డోర్ గేమ్స్ నిర్వ హించే విధంగా స్టేడియాలు శాప్‌తో కలిసి సిద్ధం చేస్తామని తెలిపారు. ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 28వరకు యోనెక్స్ సన్‌రైస్ 87వ సీనియర్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ జరుగనుం ది. 22, 23 అంతర్ రాష్ట్రాల టీమ్ ఛాంపియన్‌షిప్, 24 నుంచి 28 వరకు సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ విభా గాల్లో పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడ పాలీ క్లినిక్ రోడ్‌లోని ఇంద్రప్రస్థా హెూ టల్‌లో టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ ఏ.రవినాయుడు, అంత ర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శాప్ మాజీ చైర్మన్ అంకమ్మ చౌదరి పాల్గొని లోగో ఆవిష్కరించారు. అనంతరం కేశినేని మాట్లాడుతూ ఏపీ నలుమూలలా జాతీ య స్థాయి పోటీలు నిర్వహించాలనేదే సీఎం చంద్రబాబు కోరిక అని పేర్కొన్నా రు. ఆంధ్ర రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడా కారులు దేశంలోని ఇతర రాష్ట్ర బ్యాడ్మిం టన్ క్రీడాకారులకు ఆదర్శమన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో క్రికెట్‌తోపాటు అన్ని క్రీడలకు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించటా నికి కావాల్సిన అన్ని మౌలిక సౌకర్యాలు సిద్ధం చేస్తా మని వెల్లడించారు. ఏసీఏ తరపున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అమరావతిలో క్రీడా వర్సిటీ, స్టేడియం ఏర్పా టు కానుందని తెలిపారు. ఇందిరా గాంధీ స్టేడియం ఆధునికీ కరణ పనులకు ప్లాన్ సిద్ధం అయిందని.. త్వరలోనే సీఎం చంద్ర బాబును కలిసి ప్లాన్ వివరాలు తెలియ జేసి పనులు యుద్ధప్రాతి పదికన మొద లు పెడతామన్నారు. జింఖానా, విద్యా ధరపురం గ్రౌండ్స్ నేషనల్ గేమ్స్‌కు అనుకూలంగా తయారు చేస్తామన్నారు.

### ఏపీలో బ్యాడ్మింటన్ అకాడమీ

శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడు తూ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీ చంద్‌తో మాట్లాడి ఏపీలో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. క్రీడాకారు లకు ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని, డీఎస్సీలో క్రీడా కోటాలో 421 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తిరుపతిలో కిదాంబి శ్రీకాంత్‌కు, విశాఖపట్నంలో సింధు, అమరా వతిలో గోపీచంద్‌కు అకాడమీ ఏర్పాటుకు స్థలాలు ఇవ్వడం జరి గిందని తెలిపారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని,బ్యాడ్మింటన్ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. విజయవా డలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం వల్ల యంగ్ టాలెంట్ వెలికితీయడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్య దర్శి, శాప్ మాజీ చైర్మన్ పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ విజయవాడ లోని చెన్నుపాటి రామ కోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో జరుగ నున్నాయన్నారు. ప్రభుత్వ సహకారంతో ఈ టోర్నీ నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ఎమ్.ఎస్.ఎన్. ప్రసాద్‌తోపాటు ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్, సభ్యులు, క్రీడాభి మానులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే సంకల్పం

- అది జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది
- అవగాహన ర్యాలీలో ఈగల్ ఐజీ రవికృష్ణ
- డ్రగ్స్ వద్దు బ్రో.. సైకిల్ తొక్కు బ్రో కార్యక్రమం

గుంటూరు(చైతన్యరథం): జీవితం చాలా అమూల్యమైనదని, మాదకద్రవ్యాలు జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ హెచ్చరించారు. ఆదివారం అడవి తక్కెళ్లపాడు లోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో "ఫిట్ ఇండియా కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య సమాజ నిర్మాణమే "సంకల్పం (గుంటూరుజిల్లా పోలీస్) పేరిట మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్ర భావాలపై ప్రజల్లో అవగాహన కల్పిం చడానికి "డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో(ఈగల్)"అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా పోలీస్, ఈగల్ విభాగం సంయుక్తంగా ఈ కార్య క్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ,జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలకసంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అరికట్టడానికి అమల్లో ఉన్న కఠిన చట్టాలను తెలియజేస్తూ రూపొందించిన ప్లకార్డులు, పాటలు ప్రదర్శిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు స్టేషన్ సమీపంలోని టిడ్కో గృహాలవద్ద నుంచి ప్రారంభమై పోలీస్ పరేడ్ మైదానం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ అవగాహన లేకుండా సరదా కోసం, స్నేహం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, యువత జైలు పాలవుతున్నారని తెలిపారు. వారి కుటుంబాలు ఆవేద నకు గురవుతున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియో గాన్ని అరికట్టడానికి ఏర్పాటు చేసిన ఎన్‌డీపీఎస్ చట్టం చాలా కఠినమైనదని, ఒక్కసారి డ్రగ్స్ వినియోగిస్తూ పట్టు బడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధి స్తారన్నారు.ఉద్యోగావకాశాలు కోల్పోతారని,విదేశాలకు వెళ్ల లేరని, వారి జీవితాంతం దేశంలో ఎక్కడ ఉన్నా పోలీసులు నిఘా పెట్టి కొద్దిపాటి అనుమానం ఉన్నా తిరిగి జైలుకు పంపుతారని వివరించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టడం అవగాహన కల్పిస్తున్న ఈగల్ విభాగంలో ప్రతి ఒక్కరూ సభ్యులే.. ముఖ్యంగా ప్రతి అమ్మ ఈగల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. వారి ప్రవర్త నపై కొద్దిపాటి అనుమానం ఉన్నా ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1972కి సమాచారం అందిస్తే ప్రాథమిక దశలోనే వారు డ్రగ్స్ అలవాటుపడకుండా రక్షించుకునే అవకాశం ఉంటుం దని సూచించారు.

రాష్ట్రంలోని దాదాపు 70లక్షల మంది యువతకు అవ గాహన ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈగల్ విభాగం డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రోవంటి కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమ న్నారు. ప్రధానమంత్రి ఫిట్‌ఇండియా ఉద్యమంలో భాగం గా ప్రజలు ఫిట్‌గా ఉండాలంటే సైకిల్ తొక్కాలని పిలుపు నిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగం,విక్రయించేవారిపై కఠినచర్యలు తీసు కుంటున్నామన్నారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్ర యం, సరఫరా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్, డయల్ 112 నెంబర్, స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ కేఎం మహేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ కె.నగేష్‌బాబు. జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమాబేగం, స్థానిక గురుకుల పాఠశాల, మాస్టర్ మైండ్స్ కళాశాల, 24 బీఎన్ ఎన్‌సీసీ విద్యార్థులు, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# విలువలు తెలియని వింతజీవి జగన్

**విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు**



విజయనగరం, (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన పరకామణి చోరీ కేసు చాలా చిన్న విషయమని మాట్లాడడం విడ్డూరమని విజయనగరం పార్లమెంట్ సభ్యులుకలిశెట్టి అప్పలనాయుడు ఎద్దేవా చేశారు. విజయనగరం టీడీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి వ్యక్తులకు బాబాయ్ హత్య చిన్న కేసు అయినప్పుడు, చోరీ కేసులు చిన్నవిగా కనిపించడం అతిశయోక్తి కాదన్నారు. కానీ ఒక పార్టీ అధ్యక్షులు హెూదాలో ఉన్న వ్యక్తులు భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం, ఆలయాల పవిత్రతకు విలువ లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. బెంగళూరు ప్యాలెస్ నుంచి కాకుండా ప్రజల మధ్య తిరిగి ప్రజల సమస్యలపై అసెంబ్లీకి వచ్చి సరైన రీతిలో మాట్లాడాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్థానంలో ఉండే వ్యక్తులు శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా చర్యలు చేయకూడదన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ దుష్ట చర్యలపై అప్రమత్తంగా ఉండి ప్రలోభాలకు లోనవ్వకుండా సాధారణ ఎన్నికలలో ఇచ్చిన ఫలితాలు మాదిరిగానే రాబోవు స్థానిక ఎన్నికలలో కూడా జగన్ రెడ్డి ముఠాకు జ్ఞానోదయం కలిగించాలని కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. కూటమి ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ విదేశాలతో ద్వైపాక్షక సంబంధాలు మెరుగుపరిచి వాణిజ్య ఒప్పందాలు చేసుకొని దేశ అభివృద్ధిలో భాగంగా కృషి చేస్తుంటే,ష్ట ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దేశ, విదేశాలతో పారిశ్రామిక కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఒక పార్టీ అధ్యక్షుడు అన్నా విషయం మర్చిపోయి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోగా విడ్డూరంగా వ్యవహరించడం దారుణమన్నారు.



# టీడీపీ నేత పూసపాటికి ఎంపీ కలిశెట్టి పరామర్శ

విజయనగరం, (చైతన్యరథం): జొన్నవలస ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకులు పూసపాటి రాజేష్ వర్మ తండ్రి పూసపాటి లక్ష్మీనరసింహ రాజు ఇటీవల వయస్సు రీత్యా అనారోగ్యం చెంది సుఖీభవ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకుని విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు హాస్పిటల్‌కి వెళ్లి పెద్దాయనను పరామర్శించి వారి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు.





# సాంస్కృతిక కళా వేదిక నిర్మాణానికి శంకుస్థాపన



శ్రీకాకుళం, (చైతన్యరథం): అరసవెల్లి కోనేరు దరి స్థలంలో సాంస్కృతిక కళా వేదికను నిర్మించేందుకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 20.5 లక్షల ఎంపీ నిధులతో వేదికన నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేదికతో పాటు ఫ్రెండ్ విడివిడి గదులు బాత్రూంలో కలిపి నిర్మించి సామాన్య ప్రజలు పిల్లలు నిర్వహించేందుకు అణువైన ప్రాంతంగా తయారు చేసేందుకు ప్రణాళికలను ప్రతిపాదించారు. కోనేరును కూడా పూర్తిగా ఆధునికరణ చేసి అభివృద్ధి పరీక్ష ఎందుకు చర్యలు చేపట్టాలని, త్వరలో అరసవిల్లిలో జరగనున్న ఆశీర్వదిల్లి పండుగలకు, రథసప్తమి వేడుకలకు అవసరమైన నిమిత్తం అరసవెల్లి కిల్లిపాలెం రోడ్డును వెడల్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని, అరసలిలో వెలమ వీధి, ప్రతిపాదించిన ఇతర వీధులు, తోట రోడ్డును అభివృద్ధి చేసి కాల్వలను ఏర్పాటు చేయాలని, అవసరమైన మేరకు రోడ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఇంద్ర భాస్కర్ ని వెనుక రామి గడ్డను ఆధునీకరణ చేసి రోడ్డు వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. అరసవల్లి తెదేపా సభ్యులు ఎమ్మెల్యే శంకర్ గెలుపు పై 100 కొబ్బరికాయలు కొట్టి,శ్రీ సూర్యనారాయణ స్వామి మొక్కును చెల్లించుకున్నారు. ప్రతిపాదించిన అన్ని పనులకు త్వరితగతిన అంచనాలను తయారుచేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అరసవెల్లి గ్రామ పెద్దలు, తెదేపా సీనియర్ నాయకులు, తెదేపా నగర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాలతో ఘనంగా తెలగ ఆత్మీయ వనభోజనాలు

**పాల్గొన్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు**

విజయనగరం, (చైతన్యరథం): తెలుగువారి సాంప్రదాయాలు, ఆచారాలలో భాగంగా ప్రతీ ఏటా నిర్వహించే కార్తీక వనమాస ఆత్మీయ వనభోజన కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా తెలగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయనగరం బాబా మెట్ట శిల్పారామం పార్కులో నిర్వహించిన తెలగ ఆత్మీయ వనభోజన కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఎంపీ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలగ సంఘం సోదరులు తాను ఎంపీగా గెలవటంలో ప్రముఖ పాత్ర వహించారని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అలాగే తెలగ సంఘం హక్కుల పరిరక్షణకై వ్యక్తిగతంగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. తెలగ సంఘం సంక్షేమానకై ఒక ఎంపీగా ప్రభుత్వం నుండి రావలసిన సహకారాన్ని తీసుకురావడానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అలాగే తెలగ జాతి ఐక్యత కోసం పల్లంట్ల వెంకట రామారావు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఐక్యత కోసం ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ వనభోజన కార్యక్రమం పెద్దలు, విజయనగరం జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ, సెక్రెటరీ సుంకర సూర్యనారాయణ, ట్రెజరర్ కసిరెడ్డి ప్రకాష్ , ఈస్ట్ కోస్ట్ రైల్వే జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు బొమ్మన వెంకటేశ్వరరావు తదితర తెలగ సంక్షేమ సంఘం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.






# దాతల ఆశయాలకు తూట్లు

## వెయ్యి కోట్ల ఆనంద నిలయం భూమిలో అక్రమార్కుల పాగా, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే వనమాడి ఆగ్రహం

కాకినాడ, (చైతన్యరథం): పిఠాపురం మహారాజా చిన్నారుల విద్య %-% వికాసం కోసం అప్పగించిన దాతాస్పద ఆస్తులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హెచ్చరించారు. ఆనంద నిలయం పరిధిలోని 19 ఎకరాల భూమిని ఆక్రమించేందుకు చోటుచేసుకుంటున్న కుట్రలు దాత ఆశయానికే తూట్లు పొడుస్తున్నాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆనంద నిలయం ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు వెయ్యి కోట్లు విలువ చేసే ఈ భూమిని కొందరు అక్రమార్కులు దొడ్డి దోవలో పాగా వేయడానికి పన్నాగం పన్నెరని తెలిపారు. వారి ఆటలు ఇక సాగవని. ఎవరు కొనడానికి ముందుకొస్తే వారు ఇబ్బందుల్లో పడతారని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే చిన్నారుల గూడు అయిన ఆనంద నిలయాన్ని కాకావికాలం చేసిందని ఆయన మండిపడ్డారు. 1910 సంవత్సరంలో దాత ఈ భూమిని దానంగా ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే 1000 గజాల భూమిని అక్రమంగా ఆక్రమించిన వ్యక్తుల నుంచి రికవరీ చేసి బాధితులకు అందించామని గుర్తు చేస్తూ, మిగిలిన భూభాగం కూడా ఎవరి బాపాతం కాదన్నారు. దాత ధర్మాన్ని కాపాడాలన్నారు. భూమి వ్యవహారాలపై జరుగుతున్న అనుమానాస్పద చర్యలను అధికారులే పెనుభూతిగా మారుస్తున్నారని చెప్పారు. కాకినాడలో అక్రమ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై ఇప్పటికే కలెక్టర్‌కు పూర్తి వివరాలతో నివేదించామని వెల్లడించారు.








# అభాగ్యులకు అండగా టీడీపీ

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి

పెదవేగి,డిసెంబర్07: అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ అందించడంతో పాటు వారి సంక్షేమానికి సైతం కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన పరశా మంగయ్య అనే విభిన్న ప్రతిభావంతునికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ట్రై సైకిల్‌ను అందచేశారు. ఈ సందర్భంగా తనపై ఎంతో ఆప్యాయత చూపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు పరాసా మంగయ్య ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు.

# పైశాచికానందంలో వైసీపీ మూకలు



కాకినాడ, (చైతన్యరథం): టీడీపీ యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పైన వైసీపీ నేతలు దిగజారుడు వ్యాఖ్యలు చేసి శు నకానందం పొందుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ అన్నారు. కేంద్ర విమానాయాన శాఖ వల్ల తలెత్తిన అసౌకర్యం పైన వైసీపీ బ్యాచ్ అనవసర వ్యాఖ్యలు చేస్తోందని చెప్పారు. ఇటీవల తమ టీడీపీ ప్రతినిధులు జర్నలిస్ట్ విమానాయన సంస్థలు త్వరలోనే లోకేష్‌ను కలిసి ఈ వివాదంపై ముగింపు చేస్తారని చెప్పడంతో వైసీపీ బ్యాచ్ అనవసర గగ్గోలు పెడుతుందన్నారు. లోకేష్ కేంద్ర శాఖలో కలుగ చేసుకుంటున్నాడని కూటమికి చెందిన ఏ నేతలైన చెప్పారని వైసీపీ వాళ్లని ప్రశ్నించారు. లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న టీడీపీ ఎన్డీఏలో అతిపెద్ద రెండో పార్టీ అనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తించుకోవాలన్నారు. 2019లో వైసీపీ 22 ఎంపీలను గెలిస్తే ఒక్క కేంద్ర మంత్రి పదవి తెచ్చుకోలేని, అదే టీడీపీలో కూటమి తరుపున 21 ఎంపీలు గెలిస్తే మొత్తం మూడు కేంద్ర మంత్రి పదవులు మన రాష్ట్రానికి లభించాయన్నారు. లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు కూటమిలో ఉన్న అందరి నాయకుల మన్ననలు పొందిన వ్యక్తని రాజేష్ లోకేష్ను కొనియాడారు. వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని టీడీపీలో ఎవరు వేరే వారి శాఖలో కలగ చేసుకోరనే విషయాన్ని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని శాఖల విషయాల్లో సజ్జల రామకృష్ణారెడ్డి కలగజేసుకునే వారని ఆ విధంగానే తమ యువ నేత లోకేష్ను వారు అనుకుని ఉంటారని చెప్పారు. వైసీపీ వాళ్లు లోకేష్ విషయంలో దిగజారి మాట్లాడకుండా ఉంటే వారికి పరువు దక్కుతుందని రాజేష్ చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తుల అప్పారావు, స్థానిక నాయకుడు బంగారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కుళ్లిన కూరగాయలతో పిల్లలకు భోజనం పెడతారా..!

## కస్తుర్బా గాంధీ బాలికల వసతి గృహ అధికారులపై మడకశిర ఎమ్మెల్యే మండిపాటు

మడకశిర, (చైతన్యరథం): చదువుకునే విద్యార్థినులకు పురుగులు పట్టిన కూరగాయలతో భోజనాలు వండి పెట్టడం ఏంటి? అని మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామ పంచాయతీలోని జూనియర్ కళాశాల, కస్తుర్బా గాంధీ బాలికల వసతి గృహ అధికారులపై స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు నిలదీశారు. వసతి గృహంలో చోటుచేసుకున్న పలు అసౌకర్యాలపై విద్యార్థినులు ఎమ్మెల్యేకు సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే ఆకస్మికంగా వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వంటశాలలో ఉన్న కూరగాయలు, వంట సరుకులు, బియ్యం, వంటశాల శుభ్రతను పరిశీలించి అధికారులు, అక్కడ పనిచేసే వర్కర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థినుల పట్ల ఈ విధంగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. వసతి గృహంలో 200మంది విద్యార్థినులు ఉంటే కేవలం 2 మరుగుదొడ్లు మాత్రమే ఉంటే ఏ విధంగా పరిశుభ్రంగా ఉంటుంది? అసలు విద్యార్థినులు ఎదుర్కొనే ఇబ్బందులు పట్టించుకోరా? అంటూ ఎమ్మెల్యే అధికారుల తీరుపై మండిపడ్డారు. మనుషులు అనేవాళ్లు ఇలాంటి మరుగుదొడ్లు వాడతారా? ఇలాంటి మరుగుదొడ్లు విద్యార్థినులు వాడుతుంటే కనీసం పట్టించుకోవాలన్న మనసు మీకు రాలేదా? అని నిలదీశారు. విద్యార్థినులు తినే భోజనశాల వద్దకు వెళ్లి వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఆహారంలో ఎలాంటి నాణ్యత లేదని, రుచి లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఎందుకు అమలు చేయడం లేదు? అని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. విద్యార్థినుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే డబ్బులను ఏం చేస్తున్నారు? అవి పూర్తిగా ఎందుకు ఖర్చు పెట్టడం లేదు? అని నిలదీశారు. 200మంది విద్యార్థినులు ఉంటే వారికి కేవలం కొంచెం మొత్తంలోనే కూరలు వండితే వారందరికీ కూర ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ.....మీకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు చూస్తూ కూర్చుంటున్నారని ఎమ్మెల్యే అడిగారు. మీకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఏది పడితే అది పెడుతుంటే ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. చాలీ చాలని ఆహారం పెడుతుంటే ఎందుకు ఊరుకుంటున్నారు? అని విద్యార్థినులను ఎమ్మెల్యే అడిగారు. విద్యార్థినులు దీనికి స్పందిస్తూ...మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు సార్. మాకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టరు. అడిగితే వండింది తినండి అంటారు. కుళ్లిపోయిన పళ్లు ఇస్తే వేరొకటి అడిగినా మార్చి ఇవ్వరు అని ఎమ్మెల్యేకు వారి కష్టాలను విద్యార్థినులు చెప్పుకున్నారు. విద్యార్థినుల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు చలించిపోయారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, పనిచేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. విద్యార్థినులు ఎందుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని, ఇకపై ఇలాంటి అసౌకర్యాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.





# సంస్కార హీనుడు వైఎస్సార్సీపీ అధినేత జగన్‌రెడ్డి

## శాసనమండలి సభ్యుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ధ్వజం

అమరావతి, (చైతన్యరథం): మాజీ ఐఏఎస్ పి.కృష్ణయ్య, ఐపీఎస్ గోపినాథ్ జెట్టిలను ఉద్దేశించి జగన్ రెడ్డి అగౌరవంగా మాట్లాడిన మాటలు పెత్తందారీ పోకడలను ప్రదర్శించాయని శాసనమండలి సభ్యుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ధ్వజమెత్తారు. పి.కృష్ణయ్య, గోపినాథ్ జెట్టిలు పేద కుటుంబాల నుండి వచ్చిన సమర్థవంతమైన అధికారులన్నారు. “వాడు” “వీడు” అంటూ వారిని సంస్కారహీనంగా సంబోధించడం జగన్ కు తగదు .ఉమ్మడి రాష్ట్రంలో నిజాయితీ కలిగిన అధికారిగా ఐఏఎస్ పదవికి వన్నె తెచ్చినవారు పి కృష్ణయ్య. విస్తృత పరిచయాలు, విశేష అనుభవం ఉన్న కృష్ణయ్య ఎన్.టి.ఆర్.ట్రస్ట్ లో పనిచేస్తే తప్పేంటి?నిజాయితీతో మెలిగిన మాజీ ఐఏఎస్ అధికారి పి కృష్ణయ్య కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టే అర్హత లేదా? 5 ఏళ్ల వైసీపీ పాలనలో మీ కుటుంబ సభ్యులకు మీరు ఛైర్మన్ లు, వైస్ ఛాన్సలర్, పదవులను పంచి పెట్టలేదా?సుప్రీం కోర్టు ఆదేశాలతో సమర్థవంతమైన నిజాయితీ కలిగిన అధికారులతో ఏర్పడిందే “సిట్”. తమ పాపాలు, అవినీతి, దోపిడీలు ఎక్కడ బయటపడుతాయోనని జగన్ ఉలిక్కి పడుతున్నారన్నారు. జగన్ మాట్లాడుతున్న భాష సరిలేదు, ఇలానే కొనసాగితే



అసెంబ్లీలో వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ సీట్ల బలం కాస్తా 11 నుండి 1 కి పరిమితం అవుతుంది. ఎన్నికల సమయంలో “పెత్తందారులు వర్సెస్ పేదలు” అంటూ నినాదం ఇచ్చి, తాను పేదల పక్షమని నొక్కిచెప్పిన జగన్మోహన్ రెడ్డి పెత్తందారీ భాషను ప్రయోగిస్తున్నారన్నారు.

మా అధినేత చంద్రబాబు సైతం “వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ”, కూతురు వయస్సు ఉన్నప్పటికీ “వైఎస్ షర్మిల” అంటూ గౌరవిస్తారని గుర్తు చేశారు. తల్లి వయస్సు ఉన్న నారా భువనేశ్వరిని ఏకవచనంతో సంబోధించడం, ఐఏఎస్, ఐపీఎస్ లను “వాడు” “వీడు” అంటూ సంస్కారహీనంగా మాట్లాడటం జగన్ అహంకారానికి నిదర్శనమన్నారు.వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అరాచకాలు వెలికితీస్తున్న అధికారులను రిటైర్ అయినా వదలనని, సప్త సముద్రాలు దాటినా పట్టుకొస్తానని జగన్మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారన్నారు. పేద కుటుంబాల నుండి వచ్చినా ఉత్తమ ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పేరు తెచ్చుకున్నారు పి కృష్ణయ్య, గోపినాథ్ జెట్టి మీ కంపెనీలకు ధనుంజయ రెడ్డి, జవహం రెడ్డిలు గుమస్తాల వలె పని చేస్తున్నారని చెప్పేందుకు సంస్కారం అడ్డు వస్తోంది. పి కృష్ణయ్య అనేక జిల్లాలకు కలెక్టర్‌గా, టీటీడీ ఈవోగా, విద్యా, ఫిషరీస్ కమీషనర్ గా, భారతదేశంలోనే తొలిసారిగా “నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ” గా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించిన గొప్ప అధికారి అన్నారు. ఏపీఐఐసీ పారిశ్రామిక కేంద్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రయత్నం చేసిన గొప్ప వ్యక్తి పి.కృష్ణయ్య అన్నారు. .“పెత్తందారులు వర్సెస్ పేదలు” అంటూ ఎన్నికల్లో నినాదాలు ఇచ్చి నేడు 50 ఏళ్ల క్రితం నాటి పెత్తందారీ, జమీందారీ, భూస్వామ్య భాష మాట్లాడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. నినాదాలు ఇవ్వడమే తప్ప పేదలను గౌరవించడం వారికి చేతకాదు.పి కృష్ణయ్య, గోపినాథ్ జెట్టి లపై తాను ఉపయోగించిన భాష ను జగన్మోహన్ రెడ్డి వెనక్కి తీసుకుని క్షమాపణ కోరాలి, లేని పక్షంలో బుద్ధి చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# ప్రాంతీయ, కుల,మత వర్గాలకు అతీతుడు అమరజీవి



చిలకలూరిపేట, (చైతన్యరథం): కులమతాలు...వర్గాలు..ప్రాంతీయాభిమానానికి అతీతమైన మహోన్నతుడు స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములని, ఆయన తెలుగుజాతికోసం చేసిన త్యాగాన్ని, సేవల్ని తెలుగుప్రజలు చిరకాలం గుర్తుంచుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాజధానిలో ఏర్పాటుచేయనున్న శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుపై శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆదివారం నిర్వహించిన చర్చావేదికకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి అమరజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్తిపాటి గారి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహం.. ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మనకంటూ ఒక గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, త్యాగధనుడు శ్రీ పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహంతో పాటు, రాజధాని అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు స్మృతివనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయడం ప్రజలందరికీ గర్వకారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి ఉనికి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటులో రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని భాగస్వాముల్ని చేయాలనే మంచి ఆలోచనతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్ మంచి కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి ప్రశంసించారు. విగ్రహ ఏర్పాటుకు భూమిచ్చిన ప్రభుత్వం, నిధులివ్వడం సమస్యకాదని, కానీ మనజాతి గర్వించే మహానాయకుడి ప్రతిమలో అందరి భాగస్వామ్యం.. సహకారం ఉండటం ఆమోదనీయం.. హర్షనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉన్నంత కాలం వారి ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరన్నారు.రాకేశ్ కూడా రోశయ్య స్థాయికి ఎదగాలి..రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, యువనాయకుడు డూండీ రాకేశ్ వ్యక్తిత్వంలో, పనితనంలో తనకు తానే సాటి అని, ప్రత్యేక గుర్తింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ మన్ననలు పొంది, వారికి ప్రీతిపాత్రమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య తనను ఎంతగానో అభిమానించేవారన్న ప్రత్తిపాటి..పార్టీలకు అతీతంగా ప్రజలకోసం ఆయన స్పందించే తీరు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తానెప్పుడు వెళ్లి కలిసినా.. పుల్లారావు అడిగే ప్రతి పని చేయమని అధికారులకు చెప్పేవారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గతానుభవాల్ని గుర్తుచేసుకున్నారు. ఆయన స్థాయికి డూండీ రాకేశ్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అది కష్టమైనా రాకేశ్ సాధిస్తాడనే నమ్మకం తనకుందని ప్రత్తిపాటి చెప్పారు. రాకేశ్.. తాను లోకేశ్ తో కలిసి యువగళం పాదయాత్రలో సుదీర్ఘకాలం పాల్గొన్నామని, నేడు రాజధానిలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో రాకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి సుబ్బు, ఐనవోలు సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు , రాచమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్, అమరా మణి కుమార్, గుర్రం సాంబశివరావు , చెవూరి కృష్ణమూర్తి, మమ్మీ డాడీ శ్రీను, రాచమల్లు బద్రి, కొత్తూరి ప్రదీప్, గుప్తా, మద్ది అప్పారావు, కొలిశెట్టి రంగా, అమరా రమాదేవి, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కాకరపర్తి రజనీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

## పాల్గొన్న ఏపీ బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి

కోలార్, (చైతన్యరథం): కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ముళబాగల్‌లో నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ శివానంద స్వామి, కర్ణాటక మాజీ మంత్రులు రేవణ్ణ, వత్తూరు ప్రకాష్, ఎంపీ బీకే పార్థసారథి తదితరులు హాజరయ్యారు. అనంతరం కురుబ కులస్తులు రూ. 2 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ భక్త కనకదాసు కళ్యాణ మండపంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు పాల్గొన్నారు.



# మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

## ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడి

పెనమలూరు, (చైతన్యరథం): ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో పీహెచ్‌సీ సెంటర్‌లో రూ. 50 లక్షల 15వ ఆర్థిక మండలి నిధులతో నిర్మాణం చేపట్టిన పబ్లిక్ హెల్త్ యూనిట్ నూతన భవన నిర్మాణ పనులకు పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం కోసం వైద్య పరీక్షల నిమిత్తం నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇలా అడిగారు.. అలా స్పందించారు!

## పొర్లుకట్టవాసుల కల నెరవేర్చిన మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): 48వ డివిజన్ ప్రజల చిరకాల కోరికను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నెరవేర్చారు. డివిజన్లో పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు 40 ఏళ్లుగా ప్రహరీ గోడ, డ్రైన్ సమస్యగా ఉందని మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి నారాయణ ప్రహరీ గోడతోపాటు, డ్రైను నిర్మాణం చేపడతామని శనివారం హామీ ఇచ్చారు .24 గంటలు తిరక్కముందే నిధులు మంజూరు చేసి ఆదివారం నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.పనులను శరవేగంగా చేపట్టాలని నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు మంత్రి సూచించారు.తమ చిరకాల కోరిక నెరవేరబోతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు తహసీన్, రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

## ఘనంగా ఎరిక్సన్ బాబు పుట్టినరోజు వేడుకలు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): ప్రజా నాయకుడు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు సందడిగా జరిగాయి. వేలాదిగా తరలివచ్చి ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి శ్రేణులు ముందుగా బంగ్లా నుండి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భారీగా వచ్చారు. కూటమి శ్రేణులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులని దినోత్సవ వేడుకలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు,




## ఆళ్వారులు ఆరాధించే పురాతన వైష్ణవ దివ్యక్షేత్రం

గుంటూరు, (చైతన్యరథం): ఆర్. అగ్రహారంలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి 655 ఏళ్ల చరిత్ర ఉంది. 12 మంది ఆళ్వారులు ఉండడంతో వైష్ణవ దివ్యక్షేత్రంగా వర్ధిల్లుతోంది. దాదాపు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ ఆలయంలో స్వామివారికి నిత్యం ఉదయం ప్రాబోధిక గోష్ఠి, మధ్యాహ్నం మహా నివేదన, సాయంత్రం తీర్థ గోష్ఠితో త్రికాల అర్చనలు చేస్తుంటారు. ఏటా చైత్రమాసంలో 11 రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారు. ధనుర్మాసంలో అధ్యయనోత్సవాలు, గోదా కల్యాణం, పూజలు చేస్తుంటారు. 1970 సంవత్సరంలో వంగిపురం



వెంకటాచార్యులు అనే భక్తుడికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కలలో కనిపించి తాను కొండవీటి కొండల్లోని వాల్మీకంలో ఉన్నానని. అక్కడి నుంచి తీసుకొచ్చి ఆర్. అగ్రహారంలో ప్రతిష్ఠించాల చెప్పినట్టు కథనం ప్రచారంలో ఉంది. ఆయన మరికొందరు భక్తులతో కలిసి కొండవీటి కొండల్లో వెతకగా స్వామి విగ్రహం కనిపించింది. అక్కడి నుంచి తీసుకొచ్చి ఆర్. అగ్రహారంలో ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు. 70 అడుగుల గాలి గోపురం నిర్మించారు. జిల్లాలో అళ్వారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయాల్లో ఇది రెండోది. మొదటిది మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం. అప్పట్లో నరసరావుపేట, చిలకలూరిపేటకు చెందిన జమీందార్లతోపాటు పలువురు దాతలు దేవస్థాన నిర్వహణకు 198 ఎకరాలను దానంగా ఇచ్చారని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

# మానవత్వానికి ప్రతిరూపం వీపీఆర్ ఫౌండేషన్

నెల్లూరు, (చైతన్యరథం): ఉదయం నుంచే దివ్యాంగులు ఆశతో, ఆనందంతో కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్‌కు తరలి వచ్చారు. నడకే కష్టమైనా తమ జీవితాలకు వీపీఆర్ ఫౌండేషన్ యిచ్చే ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు బాసటగా నిలుస్తాయన్న ఆనందంతో దివ్యాంగులు ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయి. జీవనోపాధి కోసం పోరాడుతున్న దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కనుపర్తిపాడు వీపీఆర్ కన్వెన్షన్ వేదిక అయింది. 90 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించివీపీఆర్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా విలువలను చాటుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి తమ సేవలు మరింత ఎక్కువ మందికి చేరువ చేయాలన్న ఉద్దేశంతోనే తాము రాజకీయాలలోకి వచ్చామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ట్రై సైకిళ్ళ పంపిణి కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి విపిఆర్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ హోదాలో ఆమె పాల్గొన్నారు. నెల్లూరు సిటీ పరిధిలోని 90 మందికి మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆమె దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతోనే రాజకీయాలలోకి వచ్చారన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న విపిఆర్ ఫౌండేషన్ సేవలను మంత్రి నారాయణ కొనియాడారు. అనంతరం జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్యా, వైద్యం ఆధ్యాత్మిక రంగాలలో వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజా ప్రతినిధులు అన్న పదానికి సరికొత్త నిర్వచనం యిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలకు చేరువై చేస్తున్న అభినందనీయం అన్నారు. నిస్వార్ధ సేవల ద్వారా రాజకీయాలలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన వేమిరెడ్డి దంపతులు ఆదర్శప్రాయులన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీలో నడక భారమైన 90 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందివ్వడం చాలా సంతోషంగా వుందన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంతో కలిపి ఇప్పటివరకు కోవూరు, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు, కావలి, నెల్లూరు రూరల్ లో 1,050 మందికి ట్రై సైకిల్స్ అందజేశామని తెలిపారు. కంటి చూపు లేక ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన కంటి చూపు అందివ్వడం కోసం విపిఆర్ నేత్ర అనే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఉదయగిరి నియోజకవర్గం లో గత నెల నుంచి సాగుతున్న విపిఆర్ నేత్ర ద్వారా 5వేల 257ఉచితంగా కంటి పరీక్షలు చేసి 2 వేల 845 మందికి కంటి అద్దాలు అందించామన్నారు. చూసే కళ్ళకు వెలుగు%ా% నడిచే కాళ్లకు బలం%ా% తాగే గొంతుకు అమృతం" అన్నదే విపిఆర్ ఫౌండేషన్ నినాదామన్నారు. విపిఆర్ నేత్ర ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు అందిస్తామన్నారు. 2016 విపిఆర్ అమృతధార తో ప్రారంభించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 200 పై చిలుకు ఆర్ ఓ వాటర్ ప్లాంట్లు నెలకొల్పి ప్రజల దాహార్తి తీరుస్తున్నామన్నారు. ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాలో విజయవంతం చేయడంలో సహకరించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు అతీతమైన సేవా కార్యక్రమాలు చేసే తాము ప్రజలకు చేరువై మరింత మందికి సేవ చేయాలన్న సంకల్పంతోనే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చినట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, బల్లి కళ్యాణ చక్రవర్తి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పంపనూరు

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత




రాప్తాడు, (చైతన్యరథం): ఆత్మకూరు మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పంపనూరు ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణానికి సమీపంలో 30లక్షల స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో 22 సౌచాలయాల (మరుగుదొడ్ల) నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఛైర్మన్ గా వేణుగోపాల్ రెడ్డి, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నూతన పాలక మండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ఛైర్మన్ స్థానం కోసం, స్వామికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఎంతో మంది పోటీ పడ్డారన్నారు. కానీ మొదటి నుంచి స్థానికుడైన వేణుగోపాల్ రెడ్డికి ఈ అవకాశం కల్పించాలనుకున్నామన్నారు. సుబ్రహ్మణ్యస్వామి అంటే అందరికీ భక్తితో పాటు భయం కూడా ఉందన్నారు. స్వామి ఎంతో మహిమగల దైవం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని.. మీ హయాంలో ఆలయ అభివృద్ధి బాగా జరగాలన్నారు. ఇక్కడికి వచ్చే వేలాది మంది భక్తులకు త్వరగా దర్శనం కావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కమిటీ వారు భోజనం పెట్టడం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఆ కమిటీ సభ్యులకు పూర్తిగా సహకరించాలన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు 30లక్షలతో సౌచాలయాల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. 14.50కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. ఈ నిధుల కోసం ముఖ్యమంత్రితో పాటు దేవాదాయశాఖ మంత్రి, ఇతర అధికారుల వద్దకు వెళ్దామని.. అంతా కలసి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్దామన్నారు. పంపనూరు బస్టాండ్ దగ్గర 6టాయిలెట్స్ నిర్మాణానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం మరో 12 టాయిలెట్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఈ క్షేత్రం గురించి అంతా చెప్పుకునే విధంగా ఆలయాన్ని మారుస్తామన్నారు.



## నేడు మడకశిర ముద్దుబిడ్డ దీపికకు భారీ సన్మానం

మడకశిర, (చైతన్యరథం): ప్రపంచ స్థాయిలో భారత దేశ సత్తా చాటిన మడకశిర ముద్దుబిడ్డ కుమారి దీపికను సన్మానించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నిర్ణయించారు. మడకశిర పట్టణంప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మడకశిర ముద్దుబిడ్డ కుమారి దీపిక కు సన్మాన కార్యక్రమం భారీ సభ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు, రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ భక్తర్ సాబ్, పట్టణ కన్వీనర్ నాగరాజు, కన్వీనర్ నాగరాజు, కౌన్సిలర్లు నాగేంద్ర, సీనప్ప, దాసప్ప, విక్రమ్, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు నాయకులు పాల్గొన్నారు.



# ఆనందం లేని జీవితం వ్యర్థం

## ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం



తెనాలి, (చైతన్యరథం): మనిషికి ఎంత ధనం ఉన్నా.. ఆనందం లేని జీవితం వ్యర్థమని ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం అన్నారు. అందరికి ఆనందం పంచే సత్తా, శక్తి కలిగిన ముఖాన్ని దేవుడు. తనకు ఇచ్చాడని, ఇంతకన్నా తనకేమి కావాలని వ్యాఖ్యానించారు. బొల్లిముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవితకాల పురస్కారం బ్రహ్మానందం అందుకొన్నారు. తెనాలి రామకృష్ణ కవి. కళాక్షేత్రంలో బొల్లిముంత శివరామకృష్ణ పౌండేషన్, రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త చందు సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడారు. "ఆ దేవుడు ఎన్ని జన్మలు ఇచ్చినా అన్నింటిలోనూ ఇతరులకు ఆనందం పంచే జన్మ ఇవ్వాలని కోరుకుంటా, తెనాలితో నాకున్న అనుబంధం అద్భుతం. నా సోదరి అనసూయమ్మ తెనాలి జేఎంజే కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేశాడు. అప్పుడు నేను తెనాలికి వచ్చి అమెకు కూరగాయలు ఇచ్చి వెళ్తుందేవాడిని. శ్రీరామ నవమి పండగ నిర్వహణలో తెనాలి ప్రథమం. ఆకాశమంత పందిళ్లు వేసి అద్భుతంగా చేసేవారు. ఆ వేడుకల్లో పాల్గొని పానకం, వడపప్పు చాలా ఇష్టంగా తినేవాడిని. తెనాలి వైకుంఠపురంలోని శ్రీలక్ష్మి పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో డిసెంబర్ 14న నా వివాహం జరిగింది. అప్పుడు ఆలయం నిర్మాణదశలో ఉంది. బొల్లిముంత శివరామకృష్ణ చేసిన ప్రతి పనిలోనూ సమాజ మార్పు సంకల్పం కనిపిస్తుంది" అని బ్రహ్మానందం తెలిపారు.

# ఘనంగా భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలు

## పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత

పలమనేరు, (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం కోటలో భక్త కనకదాసు 538వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యుడు అమరనాథ్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి వత్తురు ప్రకాష్‌తో కలసి పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుబ కులస్థులు భారీ ర్యాలీను నిర్వహించగా, వేలాది మంది కురుబ సోదరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా కనకదాసు విగ్రహం వద్దకు చేరుకొని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కురుబ కులస్తుల అభివృద్ధి కోసం విశేష కృషి చేసిందని వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో, సామాజికంగా బలోపేతం చేయడంలో ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వం వరకు పార్టీ నిరంతరం ముందుందన్నారు. పూలవ్యాపారం చేసుకొనే మా నాన్న యస్ రామచంద్ర రెడ్డికి ఎమ్మెల్యేగా 14 శాఖలకు మంత్రిగా ఎంపీగా నాడు ఎన్టీఆర్అవకాశం ఇచ్చారన్నారు. అదేవిధంగా తనకు నాకు ఎమ్మెల్యేగా, మంత్రిగా నేడు అవకాశం కల్పించారన్నారు. అదేవిదంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యే, 2 ఎంపీలుగా అవకాశం కల్పించారన్నారు. కురుబలకు టీటీడీ బోర్డ్ మెంబెర్‌గా కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కురుబ కులస్తులు అందరూ కలసి కట్టుగ ఉండాలని , కురుబల ఎదుగుదల కోసం ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ చర్యలు చేపడుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుబ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళా సంఘాలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కొనసాగుతున్న సంక్షోభం..650 ఇండిగో విమానాల రద్దు

ఇండిగో విమానాల రద్దు పర్వం కొనసాగుతోంది. ఆదివారం 650 ఫ్లైట్‌లను రద్దు చేసినట్టు సంస్థ ప్రకటించింది. దీంతో విమానాశ్రయాల్లో అనేక మంది పడిగాపులు పడుతున్నారు. గత ఐదురోజులుగా ఇండిగో విమానాలు రద్దవుతున్న విషయం తెలిసిందే. ఇక ఆదివారాలు సాధారణంగా సంస్థ సగటున 2,300 విమానాలను నడుపుతుంది. అయితే, నేడు మాత్రం 1,650 విమాన సర్వీసులు నడుపుతామని తెలిపింది. డిసెంబర్ 10 నాటికి పరిస్థితులు అదుపులోకి వస్తాయని కూడా పేర్కొంది. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై విమానాశ్రయాల్లో ఇండిగో ఫ్లైట్‌లు ఎక్కువగా రద్దయ్యాయి. ఇదిలా ఉంటే ప్రయా ణికులకు టిక్కెట్ డబ్బుల రీఫండ్‌పై కూడా సంస్థ కీలక ప్రకటన చేసింది. డబ్బులు తిరిగి ఇచ్చేందుకే తమ తొలి ప్రాధాన్యత అని పేర్కొంది. ఇక సమస్య పరిష్కారం కోసం సంస్థ సీఈఓ, బోర్డు సభ్యులతో ఓ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూపును కూడా ఏర్పాటు చేసింది. విమా న సర్వీసుల పునరుద్ధరణ, సంక్షోభ నివారణపై ఈ గ్రూప్ దృష్టిపెట్టనుంది. ఇక ప్రయాణి కులకు ఆదివారం సాయంత్రం 8 గంటల లోపు రిఫండ్‌లను జారీ చేయాలని డీజీసీఏ శనివారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. విమానాల రద్దుతో సతమతమవుతున్న ప్రయాణికుల సహాయార్థం ఇప్పటికే భారత రైల్వే ప్రత్యేక రైళ్లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే అదనపు రైళ్లను ప్రవేశపెట్టింది. దిబ్రూగఢ్-న్యూఢిల్లీ, గువాహటి-హౌరా మధ్య సోమవారం ఈ రైలు సర్వీసులు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. వీటికి తోడుగా ఇప్పటికే అందుబాటులో ఉన్న 18 రైళ్లకు 20 అదనపు కోచ్‌లను జోడించామని తెలిపింది.




**రూ.610 కోట్లు రీఫండ్..**

ఈ అంశంపై దృష్టి సారించిన కేంద్రం.. ప్రయాణికులకు టిక్కెట్ డబ్బులను రీఫండ్ చేయాలని ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సంస్థ ఇప్పటి వరకూ రూ.610 కోట్లను రీఫండ్ చేసినట్టు పౌరవిమానయాన శాఖ తాజాగా వెల్లడించింది. సుమారు 3000 వేల వరకూ సూట్‌కేసులు, ఇతర లగేజీని కూడా తిరిగిచ్చినట్టు తెలిపింది. ఇక ఇండిగో కార్యకలాపాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆదివారాల్లో ఇండిగో రోజుకు సగటున 2,300 ఫ్లైట్ సర్వీసులు నిర్వహిస్తుంటుంది. నేడు 1,500 విమాన సర్వీసులను నడిపేందుకు ప్లాన్ చేసింది. డిసెంబర్ 10 నాటికి పూర్తిస్థాయిలో నెట్‌వర్క్ స్థిరీకరణ జరుగుతుందని కూడా సంస్థ అంచనా వేస్తోంది. సమయ పాలనకు సంబంధించి త్వరలో 75 శాతం మార్కును చేరుకుంటామని సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ సిబ్బందికి తాజాగా పంపిన అంతర్గత మెసేజీలో పేర్కొన్నారు. ఇక విమానాల రద్దుపై వివరణ కోరుతూ డీజీసీఏ.. సంస్థ సీఈఓకు, అకౌంటబుల్ మేనేజర్ ఇసిడ్రో పోర్కేరాస్‌కు ఇటీవలే షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఎయిర్‌లైన్స్‌పై రాజకీయ విమర్శలు కూడా పెరుగుతున్నాయి.

**ప్రత్యేక రైలు సర్వీసులు**

ఫ్లైట్‌లు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికుల కోసం వివిధ జోన్లు, రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాల్లో రైల్వే అదనపు రైలు సర్వీసులు ప్రారంభించింది. అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది. ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను చేర్చనుంది. ఇందులో భాగంగా సోమవారంనాడు పలు రూట్లలో ప్రత్యేక రైళ్ల సేవలను అందిస్తున్నట్టు ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రకటించింది. ఒక రైలు డిబ్రూగఢ్ నుంచి న్యూఢిల్లీ వరకూ, మరో రైలు గౌహతి నుంచి హౌరా వరకూ వెళ్తుందని చెప్పారు. దీనికి అదనంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 18 వేర్వేరు రైళ్లను నడుపుతున్నామని చెప్పారు. వివిధ సెక్టార్లలో ఈ రైళ్లు నడుస్తాయని అన్నారు. ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు. ఏ ట్రైన్‌కు అదనపు బోగీలను చేర్చారనే సమాచారం కూడా తెలుసుకోవచ్చు. కాగా రాబోయే మూడు రోజుల్లో అన్ని జోన్లలో 89 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు భారతీయ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పాట్నా, హౌరా తదితర ప్రధాన నగరాల్లోని రైళ్ల రద్దీ పరిస్థితిని విశ్లేషించిన రైల్వే మంత్రిత్వ శాఖ ఈ సత్వర చర్యలు తీసుకుంది. సెంట్రల్ రైల్వే 14, నార్తర్న్ రైల్వే 10 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ప్లాన్ చేసింది. పరిస్థితులను సమీక్షించి అవసరమైతే మరిన్ని రైళ్లను కూడా నడపనుంది. ఇతర జోన్‌లు కూడా తమ షెడ్యూల్‌తో పాటు ప్రత్యేక రైళ్లకు సంబంధించి నోటిఫికేషన్లు జారీచేశాయి.

- రూ.610 కోట్లు రీఫండ్
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు
- ప్రత్యామ్నాయంగా నేడు ప్రత్యేక రైళ్లు



## నేడు లోక్‌సభలో వందేమాతరంపై చర్చ

**- ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ: జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తారు. స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిన బంకిం చంద్ర ఛటర్జీ 'వందేమాతర గీతం' చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతపై చర్చ ఉంటుంది. ఈ ప్రత్యేక చర్చకు 10 గంటల పాటు సమయం కేటాయించారు.

**రేపు రాజ్యసభలో అమిత్‌షా ప్రారంభం**

కాగా, వందేమాతరంపై ఈ నెల 9న రాజ్యసభలో జరుగనున్న ప్రత్యేక చర్చను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రారంభిస్తారని తెలుస్తోంది. రాజ్యసభలో పార్టీ నేత జేపీ నడ్డా సైతం ఈ చర్చలో పాల్గొంటారు. డిసెంబర్ 1న ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమా వేశాలు డిసెంబర్ 19 వరకూ జరుగనున్నారు. ఎస్ఐఆర్‌పై చర్చకు విపక్షాలు పట్టు బట్టడంతో తొలి రెండ్రోజుల సమావేశాలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎస్ఐఆర్‌పై చర్చ వెంటనే ప్రారంభించాలని విపక్షాలు పట్టుబట్టగా, బీఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ముందుగా వందేమాతరంపై ప్రత్యేక చర్చ జరుపుతామని అధికార పక్షం తెగేసి చెప్పింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదర్చడంతో తొలుత 8వ తేదీన వందేమాతరంపై ఉభయసభల్లో చర్చ జరిపేందుకు అంగీకారం కుదిరింది. అనంతరం ఎన్నికల సంస్కరణల పేరుతో ఉభయసభల్లోనూ చర్చ మొదలవుతుంది.

## సామూహిక గీతా పారాయణం

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తా ఆదివారం శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది.బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సామూహిక గీతాపారాయణానికి లక్షలాది మంది హాజరయ్యారు.సనాతన సంస్కృతి సంసద్ అనే సంస్థ ఐదు లక్షల స్వరాలతో గీతా పారాయణం పేరిట ఈ కార్యక్రమం నిర్వహించింది.



# గోవా నైట్ క్లబ్‌లో ప్రమాదం: 25 మంది మృతి

- బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని నరేంద్రమోదీ
- వెలుగులోకి సీసీ ఫుటేజ్ వీడియో

గోవాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బిర్చ్ నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలి 25 మంది మృతి చెందారు. మృతుల్లో ఎక్కువగా క్లబ్ సిబ్బంది ఉన్నట్లు గుర్తించారు. గోవాలోని అర్పోరాలోని రోమియో లేన్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సీఎం ప్రమోద్ సావంత్.. సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సీఎం మాట్లాడుతూ క్లబ్‌లో భద్రతా నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదం జరిగిందని చెప్పారు. అగ్నిప్రమాదంపై వివరణా త్మక దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు.

**యజమానులపై ఎఫ్ఐఆర్**

పనజి: గోవాలోని బిర్చ్ నైట్ క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోవడంపై పోలీసులు తక్షణ చర్యలకు దిగారు. నైట్‌క్లబ్ యజమానులు సౌరభ్ లూత్రా, గౌరవ్ లూత్రాలపై భారతీయ న్యాయసంహితలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అర్పోరా-నాగోవా సర్పంచ్ రోషన్ రెడ్కర్‌ను నిర్బంధంలోకి తీసుకున్నారు. క్లబ్ మేనేజర్, ఈవెంట్ ఆర్గనైజర్లపై కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. 2013లో ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసిన రోషన్ రెడ్కార్‌ను అదుపు లోకి తీసుకున్నామని చెప్పారు. అపూర్వ గ్రామంలో నైట్‌క్లబ్ నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారని, ఇరుకైన ప్రవేశం మార్గం, తప్పించుకునే మార్గాలు లేకపోవడం, నిర్మాణంలో మండేస్వభావం కలిగిన సామగ్రిని వాడటం వంటివి ప్రమాద కారణాలుగా ప్రాథమిక విచారణలో వెల్లడికావడంతో పోలీసులు తాజా చర్యలకు దిగారు. భద్రతా నియమాల ఉల్లంఘన జరిగినప్పటికీ క్లబ్ నిర్వహణకు అనుమతించిన అధికారులపై చర్చలు తీసుకుంటామని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. కాగా, అనుమతి లేకుండా నైట్‌క్లబ్ నిర్మాణం జరిగిందని, క్లబ్‌ను కూల్చేవేసేందుకు నోటీసులు జారీ చేసినప్పటికీ దానిపై హైయర్ అథారిటీ స్టే ఇచ్చిందని విలేజ్ అధికారి ఒకరు తెలిపారు. శనివారం అర్ధరాత్రి ప్రమాదం జరిగినప్పుడు నైట్‌క్లబ్‌లో సుమారు 100 మంది వరకూ ఉన్నారని, సిలెండర్ పేలడం వల్ల ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. మంటలు చెలరేగగానే పలువురు గ్రౌండ్ ఫ్లోర్ వైపు పరుగులు తీశారని, ప్రవేశ ద్వారం ఇరుకుగా ఉండటంతో పలువురు వంటగదిలోనే చిక్కుకుపోయారని పోలీసులు చెప్పారు. మృతుల్లో నలుగురు టూరిస్టులు, 14 మంది సిబ్బంది ఉన్నట్టు చెబుతున్నారు. తక్కిన ఏడుగురిని ఇంకా గుర్తించాల్సి ఉంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ గోవా నైట్ క్లబ్ అగ్ని ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.





# 125 ప్రాజెక్టులు జాతికి అంకితం

**సరిహద్దు రహదారులు, జాతీయ భద్రతకు జీవనాధారాలు: రాజ్‌నాథ్‌సింగ్**

లెహ్: దేశవ్యాప్తంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన 125 ప్రాజెక్టులను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం లెహ్ నుంచి జాతికి అంకితం చేశారు. దేశ సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ ప్రాజెక్టులే నిదర్శనమని అన్నారు. వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టులను రూ.5,000 కోట్ల వ్యయంతో లద్దాఖ్, జమ్మూకశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరాంలలో నిర్మించారు. ఇందులో భాగంగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బీఆర్‌ఓ నిర్మించింది. బీఆర్‌ఓ చరిత్రలో ఒకేరోజు ఇన్ని ప్రాజెక్టులు ప్రారంభం కావడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా లెహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికతతో సకాలంలో ప్రాజెక్టులను బీఆర్‌ఓ పూర్తిచేయడం అభినందనీయమని అన్నారు. మన సైనికులు సమర్థవంతంగా పనిచేసేందుకు రోడ్ నెట్‌వర్క్, రియల్ టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా వంటి సౌకర్యాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మన సైనికుల శౌర్యం, ధైర్యం మనందరికీ స్ఫూర్తి దాయకమని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని పేర్కొన్నారు. సరిహద్దు రోడ్లు జాతీయ భద్రతకు లైఫ్‌లైన్లని అభివర్ణించారు. సాయుధ బలగాలు, బీఆర్‌ఓ సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల్లోని పౌరులు కలిసి జాతీయ భద్రతకు రక్షణకవచాలుగా ఉన్నారని ప్రశంసించారు.




**గాల్వాన్ యుద్ధ స్మారకం ప్రారంభం**

ప్రపంచంలో అత్యధిక ఎత్తులో నిర్మించిన యుద్ధ స్మారకాన్ని రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభించారు. లద్దాఖ్‌లోని కేఎం 120 ష్యోక్ దౌలత్‌బేగ్ ఓల్డీ మార్గంలో దీనిని నిర్మించారు. దీనిని గాల్వాన్ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన భారత సైనికుల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. అమరుల గుర్తుగా కాంస్యంతో చేసిన 20 విగ్రహాలను ఏర్పాటు చేశారు. 2020 జూన్ 15న భారత్, చైనా దళాల మధ్య గాల్వాన్‌లో భీకర ఘర్షణలో సైనికులు అమరులయ్యారు.

# జస్టిన్ ట్రూడో అఫైర్. క్లారిటీ ఇచ్చేసిన కెటీ పెర్రీ





కెనడా ప్రధానిగా దిగిపోయిన తర్వాత కూడా జస్టిన్ ట్రూడో వార్తల్లో నిలుస్తున్నా రు. అమెరికన్ పాప్ స్టార్ కేటీపెర్రీతో ఆయన ప్రేమలో పడిపోయినట్టు చాలా కాలంగా కథనాలు వినిపిస్తున్నాయి. ఇక వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్టు మీడియా, సోషల్ మీడియా అంతా కోడై కూసింది. ఈ నేపథ్యంలో జస్టిన్ ట్రూడో ప్రేమా యణంపై క్లారిటీ వచ్చింది. తాజాగా కేటీ పెర్రీ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ట్రూడోతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేశారు. తామిద్దరం ప్రేమించుకుంటు న్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే తన మొదటి భార్యతో 2023లో విడాకులు తీసుకున్న జస్టిన్ ట్రూడో.. ఇప్పుడు రెండో ఇన్నింగ్స్ మొదలు పెట్టను న్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఇటీవల జస్టిన్ ట్రూడో, కేటీ పెర్రీ జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో సమావేశమై ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. దీన్ని కిషిదా తన ఎక్స్ అకౌంట్ వేదికగా తెలియజేశారు. ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్‌ను సందర్శించా రని.. తమతో కలిసి భోజనం చేశారని కిషిదా రాసుకొచ్చారు. దీన్ని జస్టిన్ ట్రూడో కూడా రీపోస్టు చేశారు. దీంతో జస్టిన్ ట్రూడో ప్రేమాయణంపై గాసిప్‌లు గుప్పుమన్నాయి. ఈక్రమంలో ఉత్కంఠకు తెరదించుతూ కేటీ పెర్రి తమ రిలేషన్ గురించి ప్రకటించారు. జపాన్‌లో ట్రూడో తో దిగిన ఫొటోను పోస్ట్ చేసి.. "టోక్యో టైమ్స్ ఆన్ టూర్ అండ్ మోర్" అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చారు.

దాదాపు పదేళ్లపాటు జస్టిన్ ట్రూడో కెనడా ప్రధానిగా ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే జులైలో ట్రూడో – పెర్రీలు మాంట్రియాల్‌లోని ఓ రెస్టారెంట్‌లో మొదటిసారి కనిపించారు. వీరి మీటింగ్‌కు సంబంధించిన ఫొటోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. అనంతరం ఓ విలాసవంత మైన నౌకలో వీరు అత్యంత సన్నిహితంగా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. తర్వాత అక్టోబర్ 25న కేటీ పెర్రీ పుట్టిన రోజు సందర్భంగావీరు పారిస్‌లో జరిగిన కాన్సెర్ట్‌కు హాజరయ్యారు. వీరిద్దరూ చేతిలో చెయ్యి వేసుకొని ఉన్న వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

2005 మేలో జస్టిన్ ట్రుడో, సోఫీ గ్రెగోయ్‌రేకి వివాహమైంది. 18 ఏళ్ల వివాహ బంధానికి వీడ్కోలు పలుకుతూ.. జస్టిన్ ట్రూడో 2023లో తన భార్య సోఫీ గ్రెగోయ్‌రేతో విడాకులు తీసుకున్నారు. అయితే ముగ్గురు పిల్లల సంరక్షణను తామిద్దరం కలిసే చూసుంటామని ట్రూడో, గ్రెగోయ్‌రే తెలిపారు.



## కిలోవేయ విస్ఫోటనం

### 100మీటర్ల ఎత్తుకు ఉబికిన లావా

అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలోవేయ మరో సారి విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి పెద్దఎత్తున లావా ఉబికివస్తోంది. 100 అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది. అక్కడి కాలమానం ప్రకారం శనివారం ఉదయం అగ్నిపర్వతం బద్దలైనట్టు అధికారు లు తెలిపారు. హవాయి జాతీయ ఉద్యానవనం లోపల ఉన్న కాల్డెరాలోనే లావా నిలిచిపోయిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. గతేడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కిలోవేయ అగ్నిపర్వతం 38 సార్లు విస్ఫోటనం చెందింది.

# భారత్‌కు క్షమాపణ చెప్పండి

**ట్రంప్‌నకు పెంటగాన్ మాజీ అధికారి సలహా - మునీర్‌ను అప్పుడే అరెస్టు చేసి ఉండాల్సిందని వ్యాఖ్య**





పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్ ఇటీవల అమెరికాకు వచ్చినప్పుడు గౌరవించడానికి బదులు అరెస్టు చేసి ఉండాల్సిం దని పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది జూన్‌లో మునీర్‌కు వైట్‌హౌస్‌లో దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. ఏడాది కాలంగా తప్పుడు విధానాలు అనుసరిస్తున్నందుకు. 50 శాతం దిగుమతి సుంకాలను విధించినందుకు భారత్‌కు అమెరికా మౌఖిక క్షమాపణలు చెప్పాలన్నారు.

ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, ప్రపంచ ప్రజాస్వామిక దేశాల ప్రయోజనాలే వ్యక్తి అహంభావంకంటే చాలా ముఖ్యమైనవన్నారు. అహంభావాన్ని పక్కన పెట్టి, ట్రంప్ క్షమాపణలు చెప్పాలన్నారు. ట్రంప్ సర్కారు భారత్ లాంటి మిత్రదేశాన్ని వదిలేసి, పాకిస్థాన్‌లాంటి దేశాన్ని అక్కున చేర్చుకోవడంలో వ్యూహాత్మకమైన తార్కికత ఏదీ లేదన్నారు. నాటోయేతర అమెరికా ప్రధాన మిత్రదేశం అయ్యే అర్హత పాక్‌కు లేదని రూబిన్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశంగా పాకిస్థాన్‌ను గుర్తించి తీరాలని డిమాండ్ చేశారు. ఒకవేళ మళ్లీ మునీర్ అమెరికాకు వస్తే, అరెస్టు చేయాలన్నారు.

**భారత్‌ను రష్యాకు వదిలేయడాన్ని అమెరికన్లు స్వాగతించరు**

'భారత్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజా పర్యటన.. అమెరికా సర్కారు అసమర్థత, వైఫల్యంగానే కనిపిస్తోంది. అమెరికాలో మెజారిటీ ప్రజలు ట్రంప్‌ను ఇష్టపడటం లేదు. ట్రంప్‌ను వ్యతిరేకించే అమెరికన్లు దాదాపు 65 శాతం ఉన్నారని ఇటీవలే సర్వేలో వెల్లడైంది. భారత్‌లాంటి మిత్రదేశాన్ని రష్యాకు ట్రంప్ వదిలేయడాన్ని అమెరికన్లు అసలు స్వాగతించరు' అని రూబిన్ వ్యాఖ్యానించారు.

## న్యూజిలాండ్‌లో భారతీయుడికి జైలు

### మైనర్‌పై అత్యాచారం కేసు



న్యూజిలాండ్‌లో భారత సంతతికి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్‌కు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. ఇతడిపై 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటున్నాడు. 2023లో ఒక మైనర్ ప్రయాణికురాలు రాత్రి వేళ క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటిదగ్గర వదిలేశాడు. సీసీ కెమెరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకు పైగా జైలు శిక్ష విధించింది.

## దక్షిణాఫ్రికా బార్‌లో కాల్పులు.. 11 మంది మృతి

దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియా సమీపంలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. సాల్స్‌వీల్ టౌన్‌షిప్‌లో అనుమతులు లేని ఓ బార్‌లో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో 11మంది మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు పిల్లలున్నారు. మరో 14మందికి గాయాలయ్యాయి. వారికి సంబంధించిన పూర్తి సమాచారం అధికారులు వెల్లడించలేదు. కాల్పులకు ఎందుకు పాల్పడ్డారన్నది తెలియరాలేదు.



## ఉక్రెయిన్‌పైకి 653 డ్రోన్లు, 51 క్షిపణులు విరుచుకుపడిన రష్యా

ఉక్రెయిన్‌పై రష్యా ఆకస్మిక దాడికి పాల్పడింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. అమెరికా, ఉక్రెయిన్ల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న వేళ ఈ దాడి జరగడం గమనార్హం. ఉక్రెయిన్‌లోని విద్యుత్తు కేంద్రాలు, ఇంధన సదుపాయాలపై రష్యా దాడులు చేసింది. ఈ దాడుల కారణంగా జాపోరిజియాలోని అణు విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రష్యా దాడులతో కీవ్ ప్రాంతంలోని ఫాస్టివ్ పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్ దగ్ధమైంది. 653 డ్రోన్లు, 51 క్షిపణులను రష్యా వినియోగించింది. దీంతో ఉక్రెయిన్ అంతటా గగనతల అప్రమత్తతను ప్రకటించాల్సి వచ్చింది. 585 డ్రోన్లు, 30 క్షిపణులను కూల్చేశామని ఉక్రెయిన్ ప్రకటించింది. ఈ దాడుల్లో 8మంది గాయపడ్డారు.



## సూడాన్ స్కూల్‌పై డ్రోన్ దాడి..

### 33మంది చిన్నారులు సహా 50మంది మృతి



సూడాన్‌లోని దక్షిణ కోర్డోఫాన్ రాష్ట్రంలో రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) ప్రయోగించిన డ్రోన్ పిల్లల పాఠశాలపై పడటంతో 50మంది చనిపోయారు. మృతుల్లో 33మంది చిన్నారులే ఉన్నారు. బాధితులకు ప్రథమ చికిత్స అందించేందుకు వచ్చిన వైద్యులపైనా రెండో దాడి జరిగినట్టు వైద్యుల సంఘం తెలిపింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# ఇంగ్లాండ్‌పై ఆసీస్ ఘనవిజయం

- యాషెస్ రెండో టెస్టులోనూ వాష్
- ఐదు వికెట్లతో చెలరేగిన నేజర్
- 2-0 ఆధిక్యంలో కంగారూలు

యాషెస్ 2025-26లో ఆస్ట్రేలియా వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌పై ఆసీస్ సూపర్ విక్టరీ సాధించింది. 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా రెండు వికెట్లు కోల్పోయి చేధించింది. ట్రావిస్ హెడ్ రెండో ఇన్నింగ్స్‌లో నిరాశపరిచినప్పటికీ.. జెక్ వెదరల్డ్ 17, స్టీవ్ స్మిత్ 23 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సునాయాసంగా ముగించారు. బ్రిస్బేన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 334 పరుగుల భారీ స్కోర్ చేసింది. వెటరన్ బ్యాటర్ రూట్ (206 బంతుల్లో 138) అద్భుతమైన శతకంతో చెలరేగాడు. అతడికి తోడు జాక్ క్రాలీ 76 పరుగులు, ఆఖరిలో జోఫ్రా ఆర్చర్ (38 పరుగులు) మెరుపులు మెరిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ భారీ స్కోర్ చేసింది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మరోసారి 6 వికెట్లతో నిప్పులు చెరిగాడు. అనంతరం ఇంగ్లీష్ జట్టుకు ఆస్ట్రేలియా కూడా ధీటైన సమాధానమిచ్చింది. కంగారులు తమ తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ స్కోర్ నమోదు చేశారు. స్టార్ మిచెల్ స్టార్క్ 77 పరుగులతో రాణించాడు. అలానే జెక్ వెదరల్డ్ (72),




మార్నస్ లబుషేన్ (65) పరుగులు, స్టీవ్ స్మిత్ (61), అలెక్స్ క్యారీ (63) అర్ధ సెంచరీలతో మెరిశారు. దీంతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగుల ఆధిక్యం లభించింది.

**రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ జట్టు ఫెయిల్**

ఇక రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు తడబడ్డారు. 177 పరుగుల వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఇంగ్లాండ్ జట్టు కేవలం 241 పరుగులకే ఆలౌటైంది. జాక్ క్రాలీ(44), స్టోక్స్(50) రాణించినప్పటికీ.. మిడిల్ ఆర్డర్ కుప్పకూలడంతో ఆతిథ్య జట్టు నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీతో చెలరేగిన రూట్.. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 15 పరుగులకే ఔటయ్యాడు. ఆసీస్ బౌలర్లలో మైఖేల్ నేజర్ ఐదు వికెట్లను తీసి.. ఇంగ్లాండ్ పతనంలో కీలక పాత్ర పోషించాడు. స్టార్క్, బోలాండ్ తలా రెండు వికెట్లు సాధించారు. 65 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి.. టార్గెట్‌ను చేధించింది. ఇక ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి ఆస్ట్రేలియా 2-0తో దూసుకెళ్లింది. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు ఆడిలైడ్ వేదికగా డిసెంబర్ 17 నుంచి ప్రారంభం కానుంది.



## పెళ్లి రద్దు.. ప్రకటించిన స్మృతి మంధాన



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వివాహం రద్దు అయింది. ఆదివారం ఆమె సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. కాగా నవంబర్ 23న స్మృతి, సంగీత దర్శ కుడు పలాశ్ ముచ్చల్ వివాహం జరగాల్సి ఉంది. అకస్మాత్తుగా స్మృతి తండ్రి శ్రీనివాస్ మంధాన అనారోగ్యానికి గురి కావడం.. ఆ మరుసటి రోజే పలాశ్ కూడా అస్వస్థతకు గురి కావడంతో పెళ్లిని వాయిదా వేశారు. ఆ తర్వాత పలాశ్ వేరే అమ్మాయితో స్మృతి గురించి చేసిన చాట్‌లు వైరల్ అయ్యాయి. ఎంగేజ్‌మెంట్, పెళ్లికి సంబంధించిన వీడియోలు స్మృతి తన సోషల్ మీడియా ఖాతా ల్లోంచి తొలగించడంతో పెళ్లి రద్దు అనే వార్తలకు బలం చేకూరింది. స్మృతి స్నేహితురాళ్లు శ్రేయాం క, జెమీమా కూడా వేడుకలకు సంబంధించి వీడియోలు తొలగించారు. తాజాగా చాలారోజులుగా జరుగుతోన్న ప్రచారంపై స్మృతి స్పందించింది. 'గత కొన్ని వారాలుగా నా జీవితంపై ఎన్నో వదంతు లు వస్తున్నాయి. నా వ్యక్తిగత జీవితాన్ని బయటి ప్రపంచానికి చూపించడానికి నేను ఇష్టపడను. కానీ ఇప్పుడు స్పందించాల్సిన సమయం వచ్చింది. నా పెళ్లి క్యాన్సిల్ అయింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తున్నా. పలాశ్‌ను నేను పెళ్లి చేసుకోవట్లేదు. ఈ విషయం ఇంతటితో వదిలేస్తున్నా. మీరూ నాలాగే చేయండి. ఇరు కుటుంబాల ప్రైవసీని అందరూ గౌరవించాలని రిక్వెస్ట్ చేస్తున్నా. ఇండియా తరపున ఆడుతూ ఎన్నో ట్రోఫీలను గెలవడమే నా ముఖ్య లక్ష్యం' అని ఇన్‌స్టాలో స్మృతి పోస్ట్ పెట్టింది. ఆ తర్వాత ముచ్చల్ కూడా పెళ్లి రద్దయినట్లు పోస్ట్ చేశాడు.

## సింహాద్రి అప్పన్న సేవలో విరాట్ కోహ్లీ



- 20 ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లతో సచిన్‌ను దాటేశాడుగా

విశాఖపట్నం(చైతన్యరథం): సింహాద్రి శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామిని టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ దర్శించుకున్నారు. ఆయనతో పాటు యంగ్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఉన్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు కోహ్లీకి, సుందర్‌కు స్వాగతం పలికారు. వారికి అప్పన్న స్వామిని దర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. విరాట్ కోహ్లీ ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశాడు. గర్భగుడిలోని అప్పన్న స్వామిని దర్శించుకొని పూజలో పాల్గొన్నాడు. దర్శనానంతరం వారికి అర్చకులు వేదాశీ ర్వచనం చేశారు. స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలను విరాట్, సుందర్‌లకు అధికారులు అందజేశారు. ఇక భారత క్రికెటర్ల కోహ్లీ, వాషింగ్టన్ సుందర్ రాకతో అప్పన్న ఆలయంలో కాసేపు సందడి నెలకొంది. క్యూలైన్లలో ఉన్న భక్తులు కోహ్లీని చూసి.. తెగ సంబరపడ్డారు. కొందరు దూరం నుంచి సెల్ఫీలు సైతం తీసుకున్నారు. ఇక విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే... మూడో వన్డేలో టీమిండియా అలవోకగా విజయం సాధించింది. అంతేకాక 2-1 తేడాతో సిరీస్‌ను చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సహా 302 పరుగులు సాధించాడు. ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు విరాట్ కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. విశాఖలో విరాట్‌కు మంచి రికార్డు ఉంది. సింహాద్రి అప్పన్న ఆశీస్సులు ఎప్పుడూ కోహ్లీకి ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

**మరో రికార్డ్ బద్దలు**

కింగ్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శనకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన విషయం తెలిసిందే. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సార్లు ఈ అవార్డు పొందిన ఆటగాడిగా అవతరించాడు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేలో(135), రెండో మ్యాచ్ (102), మూడో వన్డేలో(65) మొత్తంగా ఈ సిరీస్‌లో 302 పరుగులు చేసిన కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ దక్కింది. సచిన్ ఖాతాలో ఇప్పటి వరకు 19 ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు ఉండగా.. విరాట్ సౌతాఫ్రికాతో వన్డేలో 20వ అవార్డు అందుకున్నాడు. దీంతో సచిన్‌ను వెనక్కి నెట్టి ఈ అవార్డు అందుకున్న ఆటగాళ్లలో కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## 100 సెంచరీల రికార్డ్ బ్రేక్ చేస్తాడు




స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ అదిరిపోయే ప్రదర్శన ఇచ్చాడు. తొలి రెండు వన్డేల్లో సెంచరీలతో చెలరేగిన విరాట్.. మూడో వన్డేలో టార్గెట్ పెద్దగా లేకపోవడంతో హ్యాట్రిక్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. విశాఖపట్నంలో సౌతాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో కోహ్లీ 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మూడు వన్డేల్లో కలిపి 302 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ అంతర్జా తీయ క్రికెట్‌లో 100 సెంచరీ లు పూర్తి చేసుకునే అవకాశముందని దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. 2027 వరల్డ్ కప్ తర్వాత కూడా కెరీర్‌ను కొనసాగించే సత్తా కోహ్లీకి ఉందన్నాడు. మూడో వన్డే ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో ముచ్చటించిన గవాస్కర్.. కోహ్లీ ఫామ్ గురించి మాట్లాడాడు. '100 సెంచరీలు కోహ్లీకి ఎందుకు సాధ్యం కాదు?. అతడు ఇంకా కనీసం మూడు సంవత్సరాలు ఆడినా వందకు చేరేందుకు 16 సెంచరీలు మాత్రమే అవసరం. దక్షిణాఫ్రికా సిరీస్‌లో కోహ్లీ మూడు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలు చేశాడు. త్వరలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లోనూ మరో రెండు శతకాలు చేస్తే అప్పుడు విరాట్ సెంచరీల సంఖ్య 86కు చేరుతుంది. ప్రపంచ కప్ 2027 ముగి సే నాటికి టీమిండియా దాదాపు 35 వన్డే మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంది. కోహ్లీ వీటన్నింటిలో ఆడి.. ఇదే ఫామ్ కొనసాగిస్తే శతకాల శతకం చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విరాట్ తన బ్యాటింగ్‌ను ఎంజా య్ చేస్తున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెలరోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్‌లో అతని ఫామ్ ఏమవుతుందో చూడాలి. ఈ బ్రేక్ లేకపోతే కివీస్‌తో సిరీస్‌లో కచ్చితంగా రెండు లేదా మూడు సెంచరీలు చేసేవాడని నేను భావిస్తున్నాను' అని గవాస్కర్ తెలిపాడు. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. అలానే అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ మాత్రమే 100 సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. 100 సెంచరీలకు మరో 16 శతకాల దూరంలో కోహ్లీ ఉన్నాడు.

## యశస్వి జైస్వాల్ సంచలన నిర్ణయం

**దేశవాళీ జట్టు ముంబై తరపున ముస్తాక్ అలీ టోర్నీలో ఆడేందుకు యశస్వి జైస్వాల్ నిర్ణయించుకున్నాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి దీనిని ధ్రువీకరించారు.**



# ఆ రంగులు.. అందుకు?



రష్మిక ప్రధాన పాత్రలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని మెచ్చిన ఓ అభిమాని.. క్లైమాక్స్ విషయంలో తనకున్న సందేహాన్ని ఎక్స్ వేదికగా బయటపెట్టాడు. ఈ మేరకు రష్మిక స్టిల్ను షేర్ చేస్తూ.. "క్లైమాక్స్‌లో రష్మిక ముఖం, దుస్తులపై అన్ని రంగులు చూపించడమెందుకు? 'అర్జున్‌రెడ్డి' సినిమాతో ఏదైనా కనెక్షన్ ఉందా?" అని రాహుల్‌ను ప్రశ్నించాడు. దానిపై దర్శకుడు స్పందించారు. ఏ సినిమాతోనూ సంబంధం లేదని తెలిపారు. "భూమా (రష్మిక పోషించిన పాత్ర)ను అవమానించేందుకు విక్రమ్ (హీరో దీక్షిత్‌శెట్టి పాత్ర) ఆ రంగులు ఉపయోగిస్తాడు. దానిని స్వీకరించడాన్ని ఆమె నేర్చుకుంది. అది ఆమె జీవితంలో ఒక భాగమని తెలుసుకుంది. అదే భూమాను ధైర్యవంతురాలిగా చేస్తుంది. ఇంట్రావర్ట్ అయిన భూమా.. తర్వాత ఇలా కాలేజీలో అందరి ముందు మాట్లాడేందుకు వెనుకాడదు. అవమానించిన వ్యక్తికి లేని సిగ్గు తనకెందుకు? అన్న పాయింట్‌ని విజువల్‌గా చూపించేందుకే అన్ని కలర్స్ వాడాం" అని రాహుల్ వివరించారు.

**'ది గర్ల్ ఫ్రెండ్' కథేంటంటే?:**

భూమా దేవి అలియాస్ భూమా, విక్రమ్ పీజీ విద్యార్థులు. ఒకే కళాశాలలో వేర్వేరు కోర్సుల్లో చేరుతారు. తొలి పరిచయంలోనే ఒకరికొకరు నచ్చేస్తారు. విక్రమ్‌ని దుర్గ (అను ఇమ్మానుయేల్) కూడా ఇష్టపడుతుంది. కానీ, విక్రమ్ మాత్రం భూమా తనని అమ్మలా చూసుకునే అమ్మాయని ఆమెనే ప్రేమిస్తాడు. ఆ మాటే విక్రమ్‌పైన భూమాకి మరింత ప్రేమని పెంచుతుంది. అలా చదువుకుంటూనే ప్రేమ ప్రయాణం చేసిన ఆ ఇద్దరూ పరస్పరం మరింత లోతుగా తెలుసుకున్నప్పుడు ఎలాంటి సంఘర్షణ ఏర్పడింది? ఆ ప్రయాణానికి ఒక విరామం కావాలని భూమా ఎందుకు అడగాల్సి వచ్చింది? అసలు ఈ ఇద్దరి మధ్య ప్రేమబంధం నిలిచిందా? లేదా? అన్నది సినిమా కథ.

# లోకేశ్‌తోనే నా సినిమా..





బాలీవుడ్ హీరో ఆమిర్‌ఖాన్– కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబోలో సినిమా ఖరారైన సంగతి తెలిసిందే. కానీ, ఆ సినిమా రద్దయినట్టు ఇటీవల రూమర్స్ వచ్చాయి. అదే కథను మరో నటుడితో తెరకెక్కించేందుకు లోకేశ్ సన్నాహాలు చేస్తున్నారంటూ ప్రచారం సాగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో వాటిపై ఆమిర్ స్పందించారు. తన తదుపరి సినిమా లోకేశ్‌తోనే అని స్పష్టం చేశారు. లోకేశ్ ఇటీవల తనతో ఫోన్‌లో మాట్లాడారని, త్వరలో ముంబయి వచ్చి పూర్తి స్క్రిప్టు వినిపిస్తానని చెప్పారన్నారు. ఏడాదికో సినిమా చేసేందుకు ప్రయత్నిస్తున్నానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తన వ్యక్తిగత జీవితంపై ఎదురైన ప్రశ్నలపైనా ఆమిర్ స్పందించారు. తన మాజీ భార్యలు రీనా, కిరణ్‌రావులను కొనియాడారు. వారిద్దరూ మంచి వ్యక్తులని, తామంతా ఒకే కుటుంబంలా ఉంటామని పేర్కొన్నారు. తాను 60 ఏళ్ల వయసులో మళ్లీ ప్రేమలో పడతానని అనుకోలేదని, అలాంటి పరిస్థితుల్లో గౌరీ స్ప్రాట్‌లాంటి వ్యక్తి పరిచయమవ్వడం అదృష్టమన్నారు.

రజనీకాంత్ హీరోగా లోకేశ్ తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'కూలీ'లో ఆమిర్ నటించిన విషయం విదితమే. రజనీకాంత్– కమలహాసన్‌లతో లోకేశ్ మల్టీస్టారర్ ప్లాన్ చేసినట్టూ వార్తలొచ్చాయి.

మరోవైపు, 'ఖైదీ–2'ని ఎప్పుడో ప్రకటించారు. దీంతో, 'కూలీ' తర్వాత లోకేశ్ ఏ సినిమాని తెరకెక్కిస్తారోనన్న ప్రశ్నకు తాజాగా సమాధానం లభించింది. ఆమిర్‌తో సినిమా పవర్ఫుల్ యాక్షన్‌తో ఉంటుందని లోకేశ్ కొన్ని నెలల క్రితం తెలిపారు. అది కొన్నాళ్ల క్రితమే రాసిన కథ అన్నారు. నటుడిగానూ లోకేశ్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఆయన హీరోగా తెరకెక్కుతున్న తొలి చిత్రం 'డీసీ'. వామిక గబ్బీ హీరోయిన్. ఈ చిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు.

# ఆమె పక్కన కూర్చోడానికి సిగ్గేసింది



సమంత– రాజ్ నిడిమోరు వివాహానికి అతి కొద్దిమంది మాత్రమే హాజరైన సంగతి తెలిసిందే. ఈ వేడుకకు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలను సమంత స్నేహితురాలు, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి ఇప్పటికే పంచుకున్నారు. తాజాగా.. శోభారాజు పెళ్లి విషయాలతోపాటు మరికొన్ని సంగతులు చెప్పారు. అన్నమయ్య సంకీర్తనలు పాడటం ద్వారా గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. రాజ్‌కు పిన్ని. పెళ్లికి ముందునాటి సంభాషణలు గుర్తుచేసుకుంటూ.. సన్నగా ఉన్న సమంత పక్కన కూర్చోవాలంటే సిగ్గేసిందంటూ సరదాగా వ్యాఖ్యానించారు. బరువు తగ్గేందుకు సమంత చెప్పిన సలహాలు, సూచనలు ఫాలో కావాలంటే భయమేసిందన్నారు. "ఆహారం విషయంలో సమంత క్రమశిక్షణతో ఉంటుందని, మూడు నెలలకోసారి ఈశా యోగా కేంద్రానికి వెళ్లి ధ్యానం చేస్తుంటుందని ఓ సందర్భంలో విన్నా. తర్వాత అది నిజమని తెలిసింది. ఆధ్యాత్మిక చింతన కలిగిన అమ్మాయి.. రాజ్ జీవితంలోకి రావడం సంతోషంగా ఉంది. రాజ్ కూడా ఆహారం, వ్యాయామం, ధ్యానం.. ఇలా అన్నింటిలో క్రమశిక్షణతో ఉంటాడు. రాజ్.. మా అక్క కుమారుడు. బాల్యంలో డివోషనల్ సాంగ్స్ పాడేవాడు. రాజ్‌పై నాకు ప్రేమ ఎక్కువ. వీరి వివాహ పద్ధతిలో 'క్లేశ నాశన' ఓ భాగం. సాత్వికాహారం పెట్టారు. సహజ సిద్ధమైన పర్ఫ్యూమ్స్‌ను గిఫ్ట్ ఇచ్చారు. పెళ్లి దుస్తుల్లో సమంత చాలా బాగుంది" అని పేర్కొన్నారు.

**వెబ్‌సిరీస్ సక్సెస్ పార్టీలో రాజ్**

వివాహానంతరం రాజ్ 'ది ఫ్యామిలీమ్యాన్–3' వెబ్ సిరీస్ సక్సెస్ పార్టీకి హాజరయ్యారు. ముంబయిలో నిర్వహించిన ఈ వేడుక ప్రాంగణానికి రాజ్ చేరుకోగానే ఫొటోగ్రాఫర్లు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌తోపాటు డైరెక్టర్ డీకే, నటుడు మనోజ్ బాజ్పాయ్ తదితరులున్నారు. మరోవైపు, సమంత కూడా వృత్తిపరంగా బిజీగా అయ్యారు. ఈనెల 1న వివాహం కాగా.. 5న 'మా ఇంటి బంగారం' షూటింగులో పాల్గొన్నారు. నందినిరెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సమంత నిర్మిస్తున్నారు.

# జీతూతో సూర్య కొత్త ప్రాజెక్టు





ఇప్పటికే రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న సూర్య.. మరో సినిమాని పట్టాలెక్కించారు. సూర్య 47 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ డైరెక్షన్‌లో సూర్య నటించనుండటం విశేషం. ఈ సినిమాలో నజ్రియా హీరోయిన్. 'ప్రేమలు' ఫేమ్ నస్లేన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. 'రోమాంచమ్'తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని సొంతం చేసుకున్న జీతూ మాధవన్.. గతేడాది 'ఆవేశం'తో మరో హిట్ అందుకున్నారు. దీంతో ఈ కొత్త మూవీపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం సూర్య నటిస్తున్న 'కరప్పు' విడుదలకు సిద్ధమవుతోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో త్రిష హీరోయిన్. మరోవైపు, తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య నటిస్తున్నారు. ఇది సూర్యకు 46వ సినిమా.

# మనం.. చట్టానికి కట్టుబడి ఉండాలి



మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాల్సిందేనని నటుడు రానా దగ్గుబాటి అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని పేర్కొన్నారు. ముంబయిలో ఒక ఈవెంట్‌లో ఎదురైన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రొడక్ట్ క్వాలిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే దేనికైనా తాను ప్రచారం చేస్తానని మరో ప్రశ్నకు బదులిచ్చారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. అందులో రానా కూడా ఉన్నారు. సీఐడీ సిట్ విచారణకు ఆయన నవంబరులో హాజరయ్యారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్నాకే ప్రచారం చేసినట్టు విచారణ అనంతరం మీడియాకు తెలిపారు. ఈ పరిణామాలనుద్దేశించి ముంబయి ఈవెంట్‌లో ప్రశ్నించగా.. రానా రియాక్ట్ అయ్యారు. నిర్మాతగానూ రానా బిజీగా ఉన్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా ఆయన నిర్మించిన 'కాంత' నవంబరులో విడుదలైంది. అందులో కీలక పాత్ర కూడా పోషించారు. మరోవైపు, శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న 'పరాశక్తి'లో కీలక రోల్ ప్లే చేశారు. ఈ మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# ట్రైలర్‌తో ఆకట్టుకున్న మార్క్



కన్నడ నటుడు సుదీప్ హీరోగా నటించిన యాక్షన్ డ్రామా మూవీ 'మార్క్'. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ మూవీ తెలుగు, కన్నడ, తమిళ్ ట్రైలర్లను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. పవర్ఫుల్ పోలీసు అధికారి అయిన హీరో.. సస్పెండ్ అయినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. దాని వెనుక ఉన్న రాజకీయం ఏంటన్నది సినిమాలో కీలకాంశం.